సూర్య
www.suryaa.com

# విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో..

ఖమ్మం రూరల్,
కల్లూరు రూరల్, ఏన్కూర్

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సూర్య సత్యనారాయణ పి, ఖమ్మం సూర్య బ్యూరో,సెల్ : 91820 39525



సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...







సోమవారం 10, ఫిబ్రవరి 2025 8 పేజీలు


- స్థానిక గిరిజనులకు అన్యాయం
- అడవిని అన్యాక్రాంతం చేసే హక్కు ఎవరిచ్చారు...
- అటవీ భూములను కాపాడే అధికారికి అడుగడుగునా అడ్డంకాలే
- అటవీ చట్టాన్ని ఉల్లంఘించి అన్యాక్రాంతం చేసుకున్న వ్యక్తులపై చర్యలు చేపడతారా...

## వలస ఆదివాసులు
## 1500 ఎకరాల అటవీ భూములు
# అన్యాక్రాంతం..




వివరాలు 2 లో..


**మణుగూరు, సూర్య (మేజర్ న్యూస్) :** ప్రతి ఏడాది చంద్రుగొండ మండలంలో అటవీ అధికారులు, గిరిజనులు మధ్య గొడవలు, ఘరషణలు చోటు చేసుకోవడం యావత్తు రాష్ట్రం ప్రజలకు తెలిసిన విషయమే. అదే మాదిరిగా మణుగూరు రేంజ్ పరిధిలో మనుబోతులపాడు సెక్షన్ పరిధిలో వలస గొత్తి కోయలు అటవీ భూములు అన్యాక్రాంతం చేసుకోవడంతో ఫారెస్ట్ అధికారులు, గొత్తి కోయల మధ్య సమన్య రోజు రోజుకు వివాదాన్పదంగా మారుతోంది. దీంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చంద్రుగొండలో ఇదే తరహా అటవీ భూముల నమన్యపై ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తమ సిబ్బందితో భూమిని కాపాడే క్రమంలో వేట కొడవళ్లు కర్రలతో దాడి చేయగా, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ విధి నిర్వహణలోనే తమ ప్రాణాలు కోల్పోయిన సంగతి అందరికీ తెలిసిందే. మణుగూరు రేంజ్ పరిధి అశ్వాపురం మండల పరిధిలో ఉన్నటువంటి మనుబోతులగూడెం ప్రాంతంలో సుమారు 200మంది ఇతర రాష్ట్రాల నుండి వలన వచ్చి ఈ ప్రాంతంలో జీవిస్తూ సుమారు 1,500 ఎకరాల దట్టమైన అడవిని పోడు పోడు భూములుగా నరికి సాగుభూములు చేసి అన్యకాంతం చేసుకున్నారు.



## నెత్తురోడిన నేషనల్ పార్క్

- బీజాపూర్ జిల్లాలో భారీ ఎన్కౌంటర్
- 31 మంది మావోయిస్టులు, ఇద్దరు జవానులు మృతి
- భారీగా ఆయుధాలు స్వాధీనం
- సైనికులను అభినందించిన చతిస్గడ్ సీఎం

**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** నేషనల్ పార్క్ అటవీ ప్రాంతం నెత్తురోడింది. దండకారణ్యం కాల్పుల మోతతో దద్దరిల్లింది.ఛత్తీస్గఢ్ రాష్ట్రం బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ ఏరియాలో ఆదివారం భద్రతా బలగాలకు, మావోయిస్టులకు మధ్య భీకర ఎదురు కాల్పులు జరిగాయి.ఈ ఘటనలో 31 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఇద్దరు జవానులు మరణించారు మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. నేషనల్ పార్క్ ప్రాంతంలోని అడవుల్లో సుమారు 300 మంది మావోయిస్టులు సమావేశమయ్యారనే పక్కా సమాచారం మేరకు బీజాపూర్ జిల్లాకు చెందిన డిస్ట్రిక్ట్ రిజర్వ్ ఫోర్స్, ఎస్టిఎఫ్, బస్తర్ ఫైటర్స్కు చెందిన జవానుల సంయుక్త బృందం ఆ ప్రాంతంలో కూంబింగ్ ఆపరేషన్ చేపట్టగా బలగాలను గమనించిన మావోయిస్టులు వారిపై కాల్పులు జరిపారు.


2లో


## కార్పొరేట్ స్థాయిలో
## వైద్య సేవలు అందించటమే లక్ష్యం

- ప్రతీ హస్పిటల్లో ఈ-ఔషధ్ పోర్టల్ లో మందుల నమోదు
- జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.రాజశేఖర్ గౌడ్



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో కమ్యూనిటీ హెల్సెంటర్లలో కార్పోరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతున్నట్లు జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి ( డీసీహెచ్ఎ) డాక్టర్.కె.రాజశేఖర్ గౌడ్ పేర్కొన్నారు.స్థానిక కమ్యూనిటీ హెల్సెంటర్ హాస్పిటల్ ను ఆదివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వార్డులకు వెళ్లి రోగులను కలిసి వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... జిల్లా వ్యాప్తంగా ఉన్న హస్పిటల్ లో మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు.


2లో




## చిరుతవి కాదు.. నక్కల పాద ముద్రలు

నిర్ధారించిన అటవీశాఖ అధికారులు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పులి గుండాల అటవీ ప్రాంతంలో ఇటీవల చిరుతపులి సంచారం కలకలం రేపడంతో గౌరారం రెవిన్యూ పరిధిలోని రాథోని చెరువు వద్ద పాద ముద్రలు కనిపించడంతో స్థానిక ప్రజల్లో పులి అడుగులుగా అనుమానించి అటవీశాఖ అధికారులకు సమాచారం అందించారు.


2లో


## అంతా తానై...

గ్రామ దేవతలకు గూడు ఏర్పాటు చేసిన మారగాని శీనన్న...


2లో


మూడు ఆలయాల ప్రతిష్టకు అంతా సిద్ధం..



## జాతరలో ఇలవేల్పులతో
## ఎదుర్కొంటున్న ఆదివాసీలు

సమ్మక్క పుట్టు గద్దె వద్ద కోయతుర్ వేల్పుల సమ్మేళనం



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) -** చిరుమల్ల గ్రామంలో లోకమాత, ఆదిపరాశక్తి. అడవి తల్లి. సృష్టికి మూలం అయిన అమ్మవారు శ్రీ సమ్మక్క తల్లి జాతరకు నాలుగు రాష్ట్రాల నుండి కోయతుర్ వివిధ వంశస్థులు వారి ఇలవేల్పులను తీసుకొని జాతరకు తీసుకు వస్తారు. కోయతుర్ ఇలవేల్పులు (దేవతలు) అందరూ కలిసి శ్రీ సమ్మక్క తల్లి పగిడిద్దరాజు కళ్యాణం జరుపుతారు ఉమ్మడి కలిసికట్టుకు నీతి, నియమయాలకు, మానవనీయ బాంధవ్య బాధ్యతలకు నిదర్శనం.


3లో

# వలస ఆదివాసులు 1500 ఎకరాల అటవీ భూములు అన్యాక్రాంతం...





మొదటి పేజీ తరువాయి

మనుబోతులగూడెం సెక్షన్ పరిధిలో రేగులగండి, వేములూరు, మనుబోతులగూడెం వీటి పరిధిలో సుమారు ఐదు గొత్తి కోయల గుంపులు ఉన్నటువంటి ప్రాంతంలో అటవీ హక్కులకు భంగం కలిగిస్తూ అన్యాక్రాంతం చేసుకున్న 1,500 ఎకరాల భూముల్లో ప్రతి కుటుంబానికి ఐదు నుంచి పదెకరాలు మినహాయించి ఆయా గ్రామాల ఆదివాసులకు అడవుల వల్ల కలిగే ప్రయోజనాలను వివరించి వారిని నచ్చజెప్పి స్వచ్ఛందంగా వారి సహకారంతో 500 ఎకరాల భూములకు ట్రెంచ్ కొట్టించి, గ్యాప్ ప్లాంటింగ్, వేయటానికి ఫారెస్ట్ అధికారులు. సిద్ధం చేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతం మనుబోతులగూడెం అధికారులకు పెను సమస్యగా మారిన పోడు భూముల సమస్య దట్టమైన అటవీ ప్రాంతం కనీసం ఫోన్ సిగ్నల్స్ లేని ఇటువంటి అటవీ ప్రాంతంలో ఫారెస్ట్ అధికారులు ధైర్య సహసాలతో వారి ఉద్యోగ బాధ్యతలను నిర్వర్తిస్తూ, వారి సహకారంతో భూములను స్వాధీనం చేసుకొని, ప్లాంటింగ్ వేసే క్రమంలో ఓ రాజకీయ పార్టీ వారిని తప్పుదోవ పట్టించి, ట్రెంచులను పూడ్పించటం, వివాదాల్లో వారికి సహకరించడం ద్వారా ఈ ప్రాంతంలో దాడులకు పాల్పడి విధ్వంసాలు సృష్టించే పరిస్థితి కనిపిస్తుంది. వలస ఆదివాసులు అటవీ భూములను అక్రమంగా స్వాధీనం చేసుకోవడం వల్ల, స్థానికంగా ఉన్నటువంటి గిరిజనులకు ఇబ్బందులు కలుగుతున్నాయి. ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ఉన్నప్పటికీని స్థానికంగా గిరిజనులకు 10 కుంటలు ఎకరం రెండు ఎకరాలు తప్ప వారికి ఎక్కువ మోతాదులో ప్రభుత్వం పట్టాలు మంజూరు చేయలేదు.

### ఆర్ఓఎఫ్ఆర్ చట్టం వలస గొత్తి కోయలకు వర్తిస్తుందా...?

ఇతర రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వచ్చిన గొత్తి కోయలు, అక్కడ పరిస్థితులు అనుకూలంగా లేకపోవడం ఈ ప్రాంతానికి వలస వచ్చి అడవులను ధ్వంసంచేసి, పంట పొలాలుగా సాగు చేస్తున్నారు. ఒక్కో కుటుంబంలో పరిమితికి మించి ఐదు నుంచి పది ఎకరాలు ఉన్నప్పటికీని, కుటుంబంలో ప్రతి ఒక్కలోకి పదెకరాలు కావాలనే నినాదంతో వారు అవలంభిస్తున్న వైఖరి వల్ల, ఫారెస్ట్ యాక్ట్, ఆర్ఓఎఫ్ఆర్ చట్టాన్ని ఉల్లంఘించి అన్యాక్రాంతం చేసుకున్నటువంటి అటవీ భూములపై అటవీశాఖ రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులు, సమగ్ర విచారణ చేపట్టి అటవీ హక్కులకు భంగం కలిగించి, ఉల్లంఘించిన వలస గుత్తి కోయిల అటవీ భూముల నమస్యపై అధికారులు దృష్టిసారిస్తారా... లేక అన్యాక్రాంతమైన భూములను సాగు భూములుగా వారికి హక్కు కల్పిస్తారా అని వేచి చూడాల్సిందే.

# అంతా తానై..





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామ దేవతల ఆశీస్సులు ఉంటేనే గ్రామ ప్రజలు సుభిక్షంగా ఉంటారని ప్రగాఢ నమ్మకంతో గ్రామంలోని గ్రామదేవతలకు గూడు ఏర్పాటుకు అంతా తానై నిర్మాణాలు చేస్తున్న మహనీయుడు మారగాని శ్రీనివాసరావు. ఆయన సొంత గ్రామంలో 2007వ సంవత్సరం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయాన్ని పునర్నిర్మానం చేశారు. శివాలయం దినదిన అభివృద్ధి చెందుతూ రాష్ట్రంలోనే ప్రఖ్యాతగాంచింది. అలా ఆలయాలు నిర్మాణంలో భాగంలో మండల కేంద్రంలో చెట్ల కింద పూజలు అందుకుంటున్న గ్రామ దేవతలకు గూడు ఏర్పాటు చేశారు మూడు దేవాలయాలకు భూమి పూజ చేశారు. శ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీశ్రీ పెద్దమ్మ తల్లి శ్రీశ్రీ పోతురాజు నూతన దేవాలయాలను నిర్మాణం చేశారు. ఆ దేవాలయాలు ఆధ్యాత్మికత పెంపొందించేలా సృజనాత్మకంగా, ఆకర్షణయంగా నిర్మాణం చేయడంతో చుట్టుపక్కల గ్రామాల భక్తులను ఆకర్షణతోలరిస్తున్నాయి. చెట్ల కిందే పూజలు అందుకుంటున్న దేవతామూర్తులకు మూడు దేవాలయాలు నిర్మాణం చేపట్టి ప్రతిష్టకు అంతా సిద్ధం చేస్తున్న మారగాని శ్రీనివాసరావు కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు ఎప్పటికీ రుణపడి ఉంటారు.

### దేవాలయాల ప్రతిష్టకు అంతా సిద్ధం...

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని గ్రామదేవతలు శ్రీశ్రీశ్రీ ముత్యాలమ్మ తల్లి, శ్రీ శ్రీ కంచు పెద్దమ్మ తల్లి, వడ్డెర కాలనీలోని ముత్యాలమ్మ, పోతురాజు దేవాలయాల నిర్మాణం పూర్తి కావడంతో ఫిబ్రవరి 11 నుండి 13వ తేదీ వరకు దేవతల ప్రాణ ప్రతిష్ట కార్యక్రమాలకు అంతా సిద్ధం చేస్తున్నారు. 11వ తేదీ మంగళవారం 9 గంటల నుండి గ్రామ తోరణా అలంకరణ, మహా గణపతి పూజ, కర్మణా పుణ్య హవచనం, గోపూజ యాగశాల ప్రవేశం హోమం అగ్ని ప్రతిష్టాపన, మంత్రపుష్ప నీరాజనం, యంత్రానుష్టనములు, జలదివాసము, నవగ్రహ అష్ట దిక్పాలక ఉపవేదిక సర్వతో భద్ర మండలి హోమములు, మంత్రపుష్ప నిరంజనం, తీర్థ ప్రసాదాలు, 12వ తేదీ యధావిధి పూజలు, యంత్ర అనుష్టానములు, క్షీరాదివాసము, మూర్తి హోమములు, రుద్ర హోమం, అష్టలక్ష్మి కుంకుమ పూజ నైవేద్యం, మంత్రపుష్ప నిరాజనలు, గ్రామోత్సవ గణపతి– వాస్తు క్షేత్రపాలక యోగిని గణమండల దేవతా హోమములు, ధ్యానాదివసము, పుష్ప దివాసము మంత్రపుష్పనీరాజనం తీర్థప్రసాదాలు వినియోగం.. 13వ తేదీ గురువారం ఉదయం 10: 17 నిమిషాలకు శ్రీశ్రీ విశ్వకర్మ క్షేత్ర వ్యవస్థాపకులు జ్యోతిష్యాగమ వాస్తు సిద్ధాంతి, ప్రతిష్ట చార్య బ్రహ్మశ్రీ వెల్లటూరి ప్రసాదాచారి చే అమ్మవార్ల ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడుతుంది. పూజా కార్యక్రమాలు అలంకరణ అనంతరం భక్తులకు దర్శనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. ఆలయ ప్రాంగణంలో మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నారు..

### భక్తులకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం

అన్నపురెడ్డిపల్లి గ్రామంలోని లాకావత్ కాలనీలో ఉన్న శ్రీ శ్రీ ముత్యాలమ్మ తల్లి, బంజారాల ఆరాధ్య దైవం కంచు పెద్దమ్మ తల్లి, వడ్డెర కాలనీ సమీపంలో ఉన్న శ్రీ ముత్యాలమ్మ పోతురాజు నూతన దేవాలయాల నిర్మాణం పూర్తి అయిందని ఈనెల 13వ తేదీ ఆలయాల ప్రాణప్రతిష్ట కార్యక్రమం నిర్వహించబడుతుందని ఆలయాలకు విచ్చేసే భక్తులకు అన్ని వసతులు ఏర్పాటు చేస్తున్నామని, గ్రామంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల గ్రామాల భక్తులు ఆడపడుచులు, అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారిని దర్శించుకొని పునీతులు కావాలని హరిహర ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు, ఆలయాల అభివృద్ధి ప్రదాత మారగాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు.

# చిరుతవి కాదు.. నక్కల పాద ముద్రలు

మొదటి పేజీ తరువాయి



వెంటనే అటవీ శాఖ అధికారులు డిఆర్ఓ సురేష్ కుమార్, సెక్షన్ ఆఫీసర్ కాలు, బీట్ అధికారులు అరుణ కుమారి, ప్రసాదులు పరిశీలించి చిరుత పాదముద్రలు కాదని చెరువు వద్ద పక్షులను వేటాడేందుకు వచ్చిన నక్కలు వాటి పిల్లలు పాద ముద్రలుగా నిర్ధారించారు. చిరుత పాదముద్రలు నక్క పాదముద్రలని తెలపడంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. అయినా పెనుబల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో చిరుతపులి సంచార ఆనవాళ్లు ఉన్నందున ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తంగా వ్యవహరించాలని రైతులను రైతు కూలీలను స్థానిక ప్రజలను అటవీశాఖ అధికారులు హెచ్చరించారు. ఇలాగే ఏమైనా అనుమానాలు ఉంటే అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# నెత్తురోడిన నేషనల్ పార్క్

మొదటి పేజీ తరువాయి





భద్రతా బలగాలు ధీటుగా స్పందించి జరిపిన ఎదురు కాల్పుల్లో 31 మంది యూనిఫామ్ మావోయిస్టులు మృతి చెందారని, ఏకే 47, ఎస్ ఎల్ ఆర్, ఇన్సాస్, బిజిఎల్ రాకెట్ లాంచర్ల తో పాటు భారీగా మందు గుండు సామాగ్రి స్వాధీనం చేసుకున్నట్లుగా బీజాపూర్ జిల్లా ఎస్పి డాక్టర్ జితేంద్ర కుమార్ యాదవ్ ప్రకటించారు. ఈ ఘటనలో డిఆర్జి కి చెందిన హెడ్ కానిస్టేబుల్ నరేష్ ధృవ్, ఎస్టిఎఫ్‌కు చెందిన కానిస్టేబుల్ వసిత్ రౌత్ మృతి చెందారు. గాయపడిన వారిని ఘటనా స్థలం నుండి హెలికాప్టర్లో జిల్లా ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి ప్రమాదమేమీ లేదని తెలిపారు. ఎదురు కాల్పుల్లో ఇద్దరు జవానులు మృతి చెందడం పట్ల ఛత్తీస్గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయి, హొం మంత్రి విజయ్ శర్మ లు తీవ్ర సంతాపం ప్రకటించారు. మరణించిన సైనికులకు ఘన నివాళులు అర్పించారు. 2026 మార్చి నాటికి నక్సలిజం అంతమవుతుందన్నారు. ఈ ఎన్కౌంటర్ 2025వ సంవత్సరం భద్రతా బలగాలు సాధించిన పెద్ద విజయంగా పేర్కొంటూ ఎన్కౌంటర్లో పాల్గొన్న సైనికులను ట్విట్టర్ వేదికగా అభినందించారు. 2024 నుండి ఇప్పటివరకు 300కు పైగా మావోయిస్టులు ఎన్కౌంటర్లలో మృతి చెందారు. మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న దండకారణ్యం వరుస ఎన్కౌంటర్లతో అట్టుడుకుతోంది. ఈ ఎన్ కౌంటర్లలో మావోయిస్టులు తమ కీలక నేతలను కోల్పోతున్నారు. తాజా ఘటనలో మృతి చెందిన మావోయిస్టులలో కూడా ఈలక నేతలు ఉండే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్కౌంటర్లలో భారీగా సభ్యులను కోల్పోవడంతో పాటు ఈ మధ్యకాలంలో బీజాపూర్ జిల్లాలో జరిగిన భద్రత బలగాల సెర్చింగ్ ఆపరేషన్లలో ఆయుధాలను తయారుచేసే సామాగ్రితో కూడిన డంపులను బలగాలు ధ్వంసం చేయడంతో మావోయిస్టు పార్టీకి కోలుకోలేని దెబ్బ తగిలిందని చెప్పవచ్చు.

# కార్పొరేట్ స్థాయిలో వైద్య సేవలు అందించటమే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

వైద్యంకు ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని అన్నారు. జిల్లాలోని హాస్పిటల్ లో మందుల కొరత లేదన్నారు. ప్రతీ హాస్పిటల్ కు వచ్చే మందులను ఈ ఔషద్ పోర్టల్ లో నమోదు చేయిస్తున్నటు తెలిపారు. మందులు ఉన్నాయా.. లేవా అనే విషయం పోర్టల్ లో చూస్తే తెలిసిపోతుందని అన్నారు. ప్రభుత్వం జవాకానాలకు రోగుల సంఖ్య పెరిగేలా సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. కార్పొరేటు కంటే మెరుగైన వైద్య సేవలు అందుతున్నట్లు తెలిపారు. ప్రతి హాస్పటల్లో పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. నేలకొండపల్లి సిహెచ్సికి ప్రహరీ గోడ, ఆర్.ఓ, ప్లాంటును మంత్రి శ్రీనివాస్ రెడ్డి,ఎంపీ రఘురాంరెడ్డి ని కోరగానే స్పందించి నిధులు మంజూరు చేయించారని పేర్కొన్నారు. ఆయన వెంట వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రామచంద్ర పాఠశాలలో ఘనంగా 89వ వార్షికోత్సవ సంబరాలు



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్):** కొత్తగూడెం లోని అతి పురాతన విద్యాలయాల్లో ఒకటిగా ఉన్న శ్రీ రామచంద్ర పాఠశాలలో 89వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయూలు వేణుకిరణ్, పాఠశాల ఇంచార్జ్ మొయిన్ అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. వార్షికోత్సవాణ్ని పురస్కరించుకొని విద్యార్థులకు క్రిడా, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటుచేసి విజేతలైన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థులు వంతులవారీగా సాంస్కృతిక ప్రదర్శనలు ఇచ్చారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రామచంద్ర పాఠశాల వ్యవస్థాపకులు రామచంద్ర అగర్వాల్ మనవడు హార్ష వర్ధన్ అగర్వాల్, రిటైర్డ్ హెచ్ఎం ఎ శ్రీనివాస్, రిటైర్డ్ ఉపాధ్యాయులు సుబ్బారావు, రిటైర్డ్ ఉపాధ్యాయులు సూర్యనారాయణ, పూర్వ విద్యార్థి ఎం శ్రీనివాస్(ప్రస్తుతం కరీంనగర్ సిఐ గా ఉద్యోగం చేస్తున్నారు), మోటివేషన్ స్పీకర్ కె ప్రసాద్ (పోలీస్) అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు హాజరయ్యారు.

# జాతరలో ఇలవేల్పులతో ఎదుర్కొంటున్న ఆదివాసీలు

### ఇది కోయతుర్ ప్రజల పకృతి సిద్ధాంతం-పూజారి చందా వీరయ్య







శ్రీ సమ్మక్క తల్లి పూజారి చందా వీరయ్య దొర మాట్లాడుతూ మాఘ శుద్ధ పౌర్ణమి నాడు సమ్మక్క తల్లి జాతర అమ్మవారి కళ్యాణం జరుపుతాము.అమ్మవారి భర్త అయినా పగిడిద్ద రాజు దేవతను పెళ్లి కొడుకుగా నాలుగో గట్టు కు చెందిన పరిశిక వంశస్థులు తీసుకో వస్తారు.ఈ అమ్మ వారి కళ్యాణం మహోత్సవం జరుపుటకు నాలుగు రాష్ట్రాలకు చెందిన కోయతుర్ వివిధ వంశస్థులు వారి, ఇలా వేల్పులను తీసుకొని వస్తారు.ముఖ్యంగా మాఘ శుద్ధ మాసంలో మాగిపోద్దు పొడిచినప్పుడు కోయ పూజారులు వారి యొక్క ప్రకృతి జ్ఞానం ప్రకారం కాలాన్ని అంచనా వేసుకొని మాఘ శుద్ద పౌర్ణమి నాటికి ఈ యొక్క చిరమళ్ళ గ్రామంలో అమ్మవారి జాతరకు చేరుకునేలా కాలాన్ని నిర్ణయించుకుంటారు.చత్తీస్ ఘడ్. ఒరిస్సా ఆంధ్రా ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాల్లో నుండి కోయతుర్ ప్రజలు వారి యొక్క ఇలవేల్పులకు పూజలు చేసి ఎంతో నిష్ఠతో కుటుంబ బంధువులతో బయలుదేరి కొండకోనలు ఎక్కుతూ దిగుతూ వాగులు వంకలు దాటుకుంటూ దట్టమైన అడవి ప్రాంతం గుండా కాలినడకన నడుచుకుంటూ మాఘ శుద్ధ పౌర్ణమి నాటికి అమ్మవారి జాతరకు చేరుకుంటారు.ఈ దేవతలు అందరూ కలిసి సమ్మక్క తల్లి పగిడిద్ద రాజు కళ్యాణం జరుపుతారు.

### 400 సంవత్సరాలకు పూర్వం నుండి జరుగుతుంది :చందా లింగయ్య దొర (ఎక్స్ ఎమ్మెల్యే )



ధర్మకర్త మండలి చందా లింగయ్య దొర (ఎక్స్ ఎమ్మెల్యే ) మాట్లాడుతూ మా యొక్క చిర్ర మల్ల గ్రామం లో అమ్మవారి కళ్యాణం 400 సంవత్సరాలకు పూర్వం నుండి జరుపుతూ ఉన్నాము.ఆనాటి నుండి గోదావరి అవతల ఒడ్డున మజ్జు రూ కొత్తపల్లి (ఏదిరా) గ్రామం నుండి పగిడిద్ద రాజు ను తీసుకువస్తున్నాము. చత్తీస్ ఘడ్ ఒరిస్సా రాష్ట్రాల్లో నుంచి కోయతుర్ వివిధ వేల్పులను తీసుకొని వచ్చేవారు. 1994- 2006 సంవత్సరాల మధ్య కాలంలో కోయా ట్రైబ్స్ విపరితమైన పేదరికంలో ఉండటం. ఆహార కొరత వలన మరియు ఆయా రాష్ట్రాల రాజ్యంకు ఇతర శక్తులకు రాజ్య ఘర్షణ కారణంగా చత్తీస్ ఘడ్ ఒరిస్సా. రాష్ట్రాల నుండి ఇలవేల్పులు రావటం కొంతకాలం ఆగిపోయాయి .ప్రస్తుతం మళ్లీ మా యొక్క పూర్వపు సాంప్రదాయం ప్రకారం గత ఆరు సంవత్సరముల నుండి జరుపుకున్నాము.అన్ని ఇలవేల్పులను ఆహ్వానిస్తూ ఉన్నాము. అని తెలిపారు.ధర్మకర్త మండలి చందా బిక్షపతి గారు మాట్లాడుతూ మంగళవారం నుండి అమ్మవారి యొక్క జాతర మహోత్సవం ప్రారంభమవుతుంది.11 వ తేదీ మంగళవారం ముండే మెలుగుట గ్రామ దేవతలను శుద్ధి చేయుట పూజలు జరుగుతాయి .12 వ తేదీ బుధవారం సార్లమ్మ తల్లి గుడికి వస్తుంది .13 వ తేదీ గురువారం నిండు జాతర ముసలమ్మ గుట్ట నుండి వనదేవత. తల్లి దేవత గుడికి వచ్చును రాత్రి 12 గంటలకు సమ్మక్క తల్లికి పగిడిద్దరాజు కళ్యాణం మహోత్సవం జరుగును.14 వ తేదీ శుక్రవారం నాడు సుంకు పండగ జరుగును మరియు భక్తులందరూ వారి యొక్క మొక్కులను చెల్లించుకుంటారు.15 వ తేదీ శనివారం తల్లి దేవత గుడి నుండి గట్టుకు బయలుదేరుతుందన్నారు .చందా భూపతి అయ్యా మాట్లాడుతూ అమ్మవారు కోరుకున్న భక్తులకు కొంగు బంగారం మరియు సంతానం లేని దంపతులు వారికి సంతానం కలగాలని ఎంతోమంది భక్తులు ఇక్కడికి వస్తారు అమ్మవారిని దర్శించుకుంటారని అని తెలిపారు.చుంచు రామకృష్ణ మాట్లాడుతూ నేను 9 తెగల ఆదివాసి సమన్వయకర్తగా మరియు కోయ పున్నెం ధర్మం ప్రదార కర్తగా పనిచేస్తున్నానన్నారు .గత కొన్ని సంవత్సరముల నుండి ఈ యొక్క ఆదివాసి సంస్కృతి సాంప్రదాయాలను కాపాడటం కోసం ఎంతో కష్టపడుతున్నాన ధర్మ ప్రచారం కోసం అనేక ప్రాంతాలు తిరుగుతూ ఉన్నాను. న యొక్క ఆదివాసి సంప్రదాయం ను. అనేది ఎంతో నిష్ట నిర్ణయాలతో కూడుకొని ఉన్నది.అలాగే అమ్మవారి జాతర కళ్యాణ మహోత్సవం కోసం ఇలవేల్పులను తీసుకురావడం కోసం చాలా కష్టపడ్డాను అమ్మవారి జాతర మహోత్సవం కార్యక్రమాల్లో నా వంతు నేను సేవ చేసుకుంటున్నానందుకు నాకు చాలా సంతోషంగా ఉంది.. అని తెలిపారు.

# రాములు మృతదేహానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్యే



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్) -** మొండికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోసూరి రాములు అనారోగ్యంతో శనివారం మృతి చెందాడు. ఆయన పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి, తెలియజేసిన ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పలు కార్యక్రమాలకు హాజరైన తుళ్లూరి బ్రహ్మయ్య





**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)-** మొండికుంటలో కె.వి.ఆర్ ఫంక్షన్ హాల్లో సర్వయ పాడు బంజర్ గ్రామానికి చెందిన సోడే మహేష్, నాగలక్ష్మి దంపతుల కుమార్తె తన్విక ఓణీల అలంకరణ వేడుకల్లో పాల్గొని అనంతరం మొండికుంట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోసూరి రాములు అనారోగ్యంతో మృతి చెందిన ఆయన పార్ధివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేసిన జిల్లా కేంద్ర సహకార బ్యాంకు డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, సర్వయపాడు, గొల్లగూడెం గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నీరజా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరం





**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) :** గొందిగూడెం గ్రామపంచాయతీ పరిధిలో ఆదివారం భద్రాచలం బస్ స్టాండ్ అవుట్ గేట్ ఎదురుగా ఉన్నటువంటి నీరజ మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఏజెన్సీ గ్రామం అయినటువంటి గొందిగూడెంలో సుమారు 400 మంది చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచితంగా షుగర్, బీపీ, వివిధ రకాల వైద్య పరీక్షలు అందించారు. ఈ వైద్య శిబిరంలో పరీక్ష అనంతరం వారికి కావలసినటువంటి మందులు ఉచితంగా అందజేశారు. హెల్త్ క్యాంపులో డాక్టర్ నీరజారెడ్డి ఎంబిబిఎస్, డి ఎన్ బి, డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి ఎంబిబిఎస్ డి సి హెచ్ చిన్నపిల్లల వైద్యనిపుణులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ హాస్పిటల్ కి వచ్చినటువంటి పేద ప్రజలకు తమ వంతు సహాయ సహకారాలు, మెరుగైన వైద్యము అందిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మరియు ఆర్ఎంపీ డాక్టర్లు నాగరాజు, నరసింహారావు, ఆదిత్య, మిధున్, మురళి పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి

### సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ



**కొత్తగూడెం టౌన్ ,సూర్య (మేజర్ న్యూస్ ) -** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 16న, తేదీన హైదరాబాద్ ఓంకార్ భవనంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో నిర్వహించే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో కార్యక్రమంలో సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఊక్లా పాల్గొని మాట్లాడుతూ రేవంత్ రెడ్డి 16 నెలల కాలంలో ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి అమలు చేయలేదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖూనీ చేస్తూ అనేక మంది విప్లవకారుల మీద ప్రజా ఉద్యమ నాయకుల మీద అక్రమ కేసులు జైలునిర్బంధాలను మరో ఎమర్జెన్సీని విధించే విధంగా కాంగ్రెస్ పరిపాలన కొనసాగుతుందని అన్నారు. తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఏ ఒక్కటి వాగ్దానం ఇంతవరకు అమలు చేయకపోవడం శోచనీయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 16వ తారీఖున హైదరాబాదు ఓంకార్ భవన్ లో జరిగే రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం.ఎల్ న్యూడెమోక్రసీ, కొత్తగూడెం సబ్ డివిజన్ కమిటీ కార్యదర్శి కందగట్ల సురేందర్,సబ్ డివిజన్ కమిటీ నాయకులు భూక్యా కిషన్ వీరమల్ల ఉమ నక్క లావణ్య బానోత్ రాజేష్ గుర్రం వెంకటేష్, %ూణూఖ% జిల్లా కార్యదర్శి జె,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాదులో ఘనంగా పటేల్ రిజియన్ మీట్

### హైడ్రా కమిషనర్‌ను సన్మానించిన మిరియాల దంపతులు




**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** పటేల్ రిజియన్ క్లబ్ (320 హెచ్) మీట్ ను సికింద్రాబాద్ లోని లయన్ భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పటేల్ రీజినల్ క్లబ్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు ఈ క్లబ్ అగ్రభాగాన ఉండాలని ఆకాంక్షించారు. మానవసేవే మాధవసేవ అనే దానికి ఈ క్లబ్ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ను పటేల్ రీజియన్ చైర్ పర్సన్ మిరియాల చంద్రమోహన్ - ఫస్ట్ లేడీ ఆఫ్ రీజియన్ వినయ లత దంపతులు మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా మిర్యాల చంద్రమోహన్ కుటుంబ సభ్యులను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అక్రమంగా కలప రవాణా చేస్తున్న ట్రాక్టర్ సీజ్

### ప్లాంటేషన్ లోని కలపను తరలిస్తున్న అక్రమార్కులు



**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** జూలూరుపాడు ఫారెస్ట్ పరిధిలోని సూరారం ప్లాంటేషన్‌లోని జామాయిల్ చెట్లను అక్రమంగా నరికి అర్ధరాత్రి తరలిస్తున్న ట్రాక్టర్‌ను జూలూరుపాడు ఫారెస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. జూలూరుపాడు ఎఫ్ఆర్ఓ జి ప్రసాదరావు వివరాలను వెల్లడించారు. గంగుల నాచారం సమీపం సూరారం ప్లాంటేషన్‌లోని జామాయిల్ చెట్లను నరికి అక్రమంగా తరలిస్తున్నారన్న సమాచారంతొ తమ సిబ్బంది వెళ్లారని,ఫారెస్ట్ సిబ్బందిని చుసి కలపను తరలిస్తున్న వ్యక్తులు ట్రాక్టర్ వదలి పారిపోయారని తెలిపారు.తమ సిబ్బంది ఎఫ్ఎస్ఓ మల్లయ్య, ఎఫ్బిఓలు నరసింహా రావు, రహీమ్ ట్రాక్టర్‌ను మండల ఫారెస్ట్ కార్యాలయానికి తరలించారని, అక్రమంగా తరలిస్తున్న జామాయిల్ కలప విలువ సుమారు 15వేల రూపాయలు ఉంటుందన్నారు. పూర్తి వివరాలను సోమవారం వెల్లాడిస్తామని ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు అన్నారు.

# సబ్బతి మంగాయమ్మ స్మృతి శేష కార్యక్రమం

## చిత్రపటానికి నివాళులర్పించిన కొత్తగూడెం ఎమ్మెల్యే సాంబశివరావు

## వైరా మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్





**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)–** మండలంలోని వెంగ న్నపాలెం గ్రామానికి చెందిన అసిస్టెంట్ కమిషనర్ పోలీస్ ( ఏసిపి)సబ్బతి విష్ణుమూర్తి,సీనియర్ పాత్రికేయులు సబ్బతి శివమూర్తి తల్లి సబ్బతి మంగయమ్మ స్మృతి శేష పుణ్యనుమోద సమారంభం కార్యక్రమం ఆదివారం వారి నివాసంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, వైరా నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ పాల్గొని బంగారం నా చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మంగాయమ్మ కుమారులు విష్ణుమూర్తి, శివ మూర్తి లను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి లకావత్ గిరిబాబు,కాకర్ల మాజీ ఎంపీటీసీ పొన్నెకంటి సతీష్ కుమార్, సిపిఐ నాయకులు,యలంకి మధు,సిరిపురపు వెంకటేశ్వర్లు,ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు,రామిశెట్టి రాంబాబు,సాయిన్ని అనిల్, మాలమహానాడు మండల నాయకులు బుడుపుడి ప్రభాకర్,ఇల్లంగి తిరపతి పాల్గొన్నారు.

# జనక్ ప్రసాద్‌ను విమర్శించే స్థాయి మిరియాల రాజిరెడ్డికి లేదు

## ఐ ఎన్ టి యు సి ఇల్లందు బ్రాంచి ఇంచార్జి గోచికొండ సత్యనారాయణ



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్) –** తనకున్న చురుకైన ఆలోచనలతో గత సింగరేణి ఎన్నికల్లో ఐఎన్టీయూసీని అధిక స్థానాలలో గెలిపించిన తెలంగాణ కనీస వేతనాల కమిటీ చైర్మన్, ఐ ఎన్ టి యు సి సెక్రెటరీ జనరల్ జన ప్రసాద్ ను విమర్శించే స్థాయి టీజీపీకేఎస్ నేత మిర్యాల రాజిరెడ్డికి లేదని ఐఎన్టీయూసీ ఇల్లందు బ్రాంచ్ ఇన్చార్జి, గోచికొండ సత్యనారాయణ ఆరోపించారు. కార్మికుల చందాలను అక్రమ పద్ధతిలో కాజేసి విలాసవంతమైన కార్లను కొనుక్కునే చరిత్ర ఆయనదేనని, ఆనాడు చెంగర్ల మల్లయ్యకు నీకు మధ్య బల నిరూపణ జరిగితే ఐ ఎన్ టి యు సి నాయకత్వం వద్దకు వచ్చి మద్దతు ఇవ్వాలని కాళ్లు పట్టుకొని బతిమిలాడిన చరిత్ర నీది కాదా అని గోచికొండ ప్రశ్నించారు. టీబిజీకేఎస్ పదేళ్ల పాలనలో సింగరేణిలో అవినీతి విపరీతంగా పెరిగిపోయిందని, ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని మెడికల్ బోర్డు పైరవీలపై లక్షలాది రూపాయలు సంపాదించారని ఆరోపించారు. ఈరోజు కంపెనీలో 35 వెల మంది కాంటాక్ట్ కార్మికులు ఉన్నారంటే అది మీ మూలంగానేనని అన్నారు. ఆనాడు సింగరేణి సంస్థను తన గుప్పిట్లో పెట్టుకుని కవితక్క వేలకోట్ల రూపాయలు వెనకేసుకోలేదానని గోచికొండ ప్రశ్నించారు. సింగరేణి క్లర్క్ పోస్ట్ లు10 నుండి 20 లక్షల అమ్ముకున్న విషయం నిజం కాదా, ప్రతి మెడికల్ బోర్డులో 20 నుండి 30 కేసులు చేసుకొని నిజమైన అనారోగ్య కార్మికుల ఉసురు పోసుకున్నది మీరు కదా అని ఆయన ప్రశ్నించారు. ఇలా చెప్పుకుంటూ పోతే మిర్యాల రాజిరెడ్డి అక్రమాలు అనేకం ఉన్నాయని, ఇప్పటికైనా ఐఎన్టీయూసీ నాయకులపై ఆరోపణలు చేయడం మానుకోవాలని గోచికొండ హితవు పలికారు. ఆనాడు యూనియన్ ఎన్నికల్లో టీబీజీకేఎస్ ఓడిపోయి ఐ ఎన్ టి యు సి గెలిచిన రోజున యూనియన్ మారేందుకు ప్రయత్నించ లేదా అని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మా నాయకుడైన జన ప్రసాద్ పై నమ్మకంతో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల కమిటీ చైర్మన్గా నియమించారని, అప్పటినుండి అనేక కార్మిక సంక్షేమ కార్యక్రమాలను నిర్వహిస్తూ సమస్యల సాధనలో ముందున్నారని అన్నారు.

# నేడు కలెక్టరేట్ లో ప్రజావాణి కార్యక్రమం

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారం కోసం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని ఆయన పేర్కొన్నారు.

# ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాట యోధుడు కాసాని







## పేదల ఇళ్ల స్థలాల పోరాటాలకు మార్గదర్శి కాసాని

## కాసాని స్ఫూర్తితో పేదల పక్షాన భవిష్యత్ పోరాటాలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్

**కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్ ) –** ప్రజా సమస్యలపై పనిచేయడంలో అలుపెరగని పోరాటయోధుడు కాసాని ఐలయ్య అని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు అన్నారు. స్థానిక మంచి కంటి భవన్లో అమరజీవి కాసాని ఐలయ్య సంస్మరణ సభ సిపిఎం టౌన్ కార్యదర్శి లిక్కి బాలరాజు అధ్యక్షతన జరిగింది . ముందుగా కాసాని చిత్రపటానికి పోతినేని సుదర్శన్ జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు సీనియర్ నాయకులు ఎం ఎన్ రెడ్డి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పోతినేని మాట్లాడుతూ కొత్తగూడెం ప్రాంతంలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించడంలో కాసాని కీలక పాత్ర పోషించారని పార్టీని నిర్మించే క్రమంలో ఎన్నో ఆటంకాలు,శత్రువుల నుండి భౌతిక దాడులు సైతం ఎదుర్కొన్నాడని అన్నారు. తన యావత్ జీవితాన్ని పార్టీకి ప్రజలకి అంకితం చేసిన ధన్యజీవి కాసాని అని కొనియాడారు. ఇళ్ల స్థలాల పోరాట్లో జైలుకు వెళ్లి పేదలకు భూమి పంచేవరకు పట్టు వదలని విక్రమార్కుడిలా పోరాటాలు చేసి సాధించడాని అన్నారు. ప్రస్తుతం పాలక వర్గాల ప్రజా వ్యతిరేక విధానాలపై పోరాటాలు నిర్వహించే క్రమంలో కాసాని మరణించడం కమ్యూనిస్టు ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఐలయ్య పేదల తరఫున పోరాడుతూనే ప్రజల మధ్యలో తన ప్రాణం పోవాలని కోరుకున్నాడని అదేవిధంగా తన తొలి శ్వాస విడిచే వరకు కూడా పోరాటాల్లో భాగస్వాములు అయ్యారని ఆయన గుర్తు చేశారు. తన అనారోగ్య సమస్యలను సైతం లెక్కచేయకుండా మొక్కవోని దీక్షతో ప్రజల తరపున పోరాటంలో వినలేని కృషి చేశారని ఆయన కొనియాడారు పేదల పక్షాన పోరాటమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు.

### భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఎం పార్టీ పెద్దదిక్కును కోల్పోయింది--సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మార్క్సిస్టు పార్టీ పెద్ద దిక్కును కోల్పోయిందని ఐలయ్య మరణం జిల్లాకు ప్రజా ఉద్యమాలకు తీరనిలోటని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ఇళ్ల స్థలాలు భూ పోరాటాలకు ఐలయ్య గారు సదా మార్గదర్శిని ఆయన బాటలో భవిష్యత్తు పోరాటాలు నిర్మించడమే కాసానికి ఇచ్చే ఘనమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు.

### వామపక్ష ఐక్యతకు కాసాని కృషి-సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సలిగంటి శ్రీనివాస్


కొత్తగూడెం నియోజకవర్గంలో వామపక్షాల ఐక్యతకు కాసాని ఎనలేని కృషి చేశారని రాజకీయాలకు అతీతంగా అందరి మన్ననలు పొందిన గొప్ప వ్యక్తి కాసాని అని ఆయన కొనియాడారు రాజకీయాలతో సంబంధం లేకుండా అన్ని రాజకీయ పక్షాలు అభిమానించే ఏకైక వ్యక్తి కాసాని అని అన్నారు కాసాని మృతి వామపక్ష ఉద్యమానికి తీరని లోటని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజే రమేష్ జిల్లా కమిటీ సభ్యులు ప్రముఖ న్యాయ వాదులు పుల్లయ్య నాగేశ్వరరావు తెలంగాణ ఉద్యమ నాయకులు తొగరి రాజశేఖర్ సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ నాయకులు డి వీరన్న ఎస్ లక్ష్మి నందిపాటి రమేష్ సీనియర్ నాయకులు ఎంవీ అప్పారావు కే హెచ్ ప్రసాద్ కే సమ్మయ్య రాజారావు విజయగిరి శ్రీనివాస్ అభిమన్యు నాగకృష్ణ సూరం ఐలయ్య జునుమాల నగేష్ ప్రమోద్ ఇందిరా ఎన్ ఎస్ రాజు ఏం ఎస్ ప్రకాష్ నరసింహారావు వాణి తదితరులు పాల్గొన్నారు.

# పెద్దమ్మగుడిలో 4వ రోజు శ్రీ శివాలయ ప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహెూత్సవాలు













**పాల్వంచ రూరల్,సూర్య(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని కేశవాపురం, జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)ఆవరణలో నూతనముగా నిర్మించిన శ్రీ శివాలయంలో శ్రీ స్వామివారి, పరివార దేవతా సహిత జీవధ్వజ పాంచాహ్నిక దీక్షా ప్రతిష్టాపన, అమ్మవారి పంచమ పుష్కర (షష్టాబ్ది) పూర్వక మహాకుంభాభిషేక మహెూత్సవములు ఈ నెల 6వ తేదీన ప్రారంభించబడినవి. ఆదివారం 4 వ రోజు ప్రతిష్టా మహెూత్సవములో "గణపతిపూజ, కర్మణ: పుణ్యాహవచనము, పంచామృతపంచగవ్య అధివాసము, మూలమంత్ర హెూమములు నిర్వహించారు. మహిళ భక్తులచే సామూహిక కుంకుమపూజ నిర్వహించారు. మధ్యాహ్నం చండీహెూమం సాయంత్రం సంబర హెూమమలు, అంగహెూమములు, ధాన్యాధివానము, పుష్పాధివానము, హిరణ్యాధివానము, శయ్యాధివాసము, నీరాజన మంత్రపుష్పం చతుర్వేద స్వస్తి తీర్థప్రసాద వినియోగం జరిగినవి. ఈ పూజ కార్యక్రమములను బ్రహ్మశ్రీ అవధానుల శివసంతోష్ కుమార్ శర్మ బృందం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. అదేవిధంగా సోమవార ఉదయం 8-30 గంటలకు గణపతిపూజ, కర్మణ:పుణ్యా హవచనము, అధివాసము హెూమము, గర్తన్యాసము, ధాతున్యాసము, 9-00 గంటలకు శ్రీ నూతక్కి శ్రీనివాసరావు- రాజకుమారి దంపతులచే నిర్మించబడిన కళ్యాణమండవం, అన్నదాన సత్రముల ప్రారంభము, 11-30 ని?లకు స్థిరమంత్ర, విగ్రహ శిఖర ప్రతిష్ట, తదనంతరం కళాన్యాసం, కళాప్రతిష్ట, ప్రాణప్రతిష్ట, నేత్రోన్మీళనం, దృష్టి కుంభం, ధేను దర్శనం, మధ్యాహ్నం 12-15 ని?లకు అమ్మవారి ఆలయములో పంచమపుష్కర (షష్టాబ్ది) మహాకుంభాభిషేక మహెూత్సవము జరువబడును. అనంతరం మహాపూర్ణాహుతి, వనక్షత్సర్జనం, అవబృదం,మహదాశీర్వచనం,వండితనత్కారం అనం తరం మహా అన్నదానము. సాయంత్రం ప్రత్యేక కళ్యాణవేదిక పై "శ్రీ శివపార్వతుల కళ్యాణ మహెూత్సవము" నిర్వహించబడును.

# అధికారులు గిరిజన దర్బార్‌కు సమయం పాటించాలి

**భద్రాచలం ఐటిడిఏ,సూర్య (మేజర్ న్యూస్ )–** భద్రాచలం ఐటిడిఏ కార్యాలయంలో సోమవారం నిర్వహించనున్న గిరిజన దర్బార్ కార్యక్రమానికి అన్ని శాఖల ఐటీడీఏ యూనిట్ అధికారులు సకాలంలో హాజరుకావాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని ఆయన తెలుపుతూ సంబంధిత యూనిట్ అధికారులు ఉదయం 10.30 గంటలకు ఐటీడీఏ సమావేశ మందిరంలో హాజరుకావాలని ఆయన పేర్కొన్నారు.



# పటేల్ రిజియన్ మీట్‌లో ఘనంగా

**-హైడ్రా కమిషనర్ ను సన్మానించిన మిరియాల దంపతులు**

ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)



పటేల్ రిజియన్ క్లబ్ (320 హెచ్) మీట్ ను సికింద్రాబాద్ లోని లయన్ భవన్ లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ పటేల్ రీజినల్ క్లబ్ మీట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అన్ని వర్గాల ప్రజలకు సేవ చేసేందుకు ఈ క్లబ్ అగ్రభాగాన ఉండాలని ఆకాంక్షించారు. మానవసేవే మాధవసేవ అనే దానికి ఈ క్లబ్ ఆదర్శంగా నిలవాలని పేర్కొన్నారు. అనంతరం హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ ను పటేల్ రీజియన్ చైర్ పర్సన్ మిరియాల చంద్రమోహన్ - ఫస్ట్ లేడీ ఆఫ్ రీజియన్ వినయ లత దంపతులు మెమెంటో, శాలువాతో ఘనంగా సన్మానించారు. కాగా మిర్యాల చంద్రమోహన్ కుటుంబ సభ్యులను హైడ్రా కమిషనర్ ఏవి రంగనాథ్ సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కుల గణన కాదు కుట్రల గణన

**-ప్రభుత్వం విడుదల చేసిన సర్వే తప్పులు తడకగా ఉన్నది**

**-గవర్నర్ ఆమోదం లేకుండా ఎస్సీ వర్గీకరణ ఎలా చేస్తారు**

**-ఖమ్మం జిల్లా టిడిపి నాయకులు ఫైర్**



ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్

ఫిబ్రవరి 9 ఖమ్మం నగరం ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు విష యంలో కాంగ్రెస్ ఎలా గైతే ప్రజలకు మోసం చేసిందో సమగ్ర కుటుంబ బీసీ కుల గణన విషయంలోనూ అలానే మోసం చేసిందనీ ప్రజలను నమ్మించి గొంతు కోసిందని అసెంబ్లీలో ప్రభుత్వం విడుదల చేసిన కుల గణన సర్వే తప్పుల తడకగా ఉన్నదని ఈ కుల గణనతో బీసీలకు న్యాయం జరుగుట మాట దేవుడెరుగు పూర్తిగా అన్యాయం జరిగినట్టు స్పష్టంగా కనిపిస్తున్నదని తెలిపారు గతంలో 51శాతంగా ఉన్న బీసీలు ఇప్పుడు 46 శాతానికి ఎలా పడిపోయారని ప్రశ్నిస్తున్నారు.కొత్తగా ముస్లింలు బీసీలుగా రిపోర్టులో చేర్చడం బీసీల జనాభా పెరిగిందని చెప్పే ప్రయత్నమే తప్ప మరోటి కాదు. బీసీ జనాభాను తక్కువ చేసి చూపెట్టడం అంటే బీసీలకు హక్కుగా రావాల్సిన రాజకీయ ఆర్థిక సామాజిక అవకాశాలను అందకుండా చేయడమే అవుతుందని రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానంలో మరో వైఫల్యం కూడా స్పష్టంగా కనిపించింది. కాంగ్రెస్ ప్రభుత్వం కొత్తగా హిందూ బీసీలు, ముస్లిం బీసీలని తెరపైకి తీసుకొచ్చింది కాబట్టి భవిష్యత్తులో వారికి ఏ క్యాటగిరీలో రిజర్వేషన్లు ఇస్తుందో రేవంత్ ప్రభుత్వం వివరణ ఇవ్వాలి. ప్రవేశపెట్టిన కుల నివేదికతో బండారం బయటపడిందనీ టిడిపి శ్రేణులు మండిపడ్డాయి ఎస్సీ వర్గీకరణ బిల్లుపై గవర్నర్ ఆమోదించి సంతకం చేయకుండా వర్గీకరణ చేసామని చెప్పుకోవటం ఎస్సీలను మోసగించటం కాదా అని మేము ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్నామని ఏపీలో మా ప్రభుత్వం, మా నాయకుడు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వెనుకబడిన కులాలకు అన్ని రంగాలలో పెద్దపీట వేసారని వారిని చూసి నేర్చుకోవాలని మేము ఈ వేదికగా ప్రభుత్వాన్ని కోరుతున్నాము రిజర్వేషన్ల విషయంలో గందరగోళం సృష్టించద్దని ప్రజలను మోసం చేయొద్దని తెలుగుదేశం పార్టీ డిమాండ్ చేస్తుందని అన్నారు లేని పక్షంలో వెనుకబడిన వర్గాలను కలుపుకొని తెలుగుదేశంపార్టీ వారికి రావలసిన రిజర్వేషన్ కోటా వచ్చేవరకు ఉద్యమం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో ఖమ్మం పార్లమెంట్ హడ్ హక్ కమిటి సభ్యులు కేతినేని హరీష్, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, నాగార్జున శ్రీనివాస్, మందపల్లి కోటేశ్వరరావు, చుండూరు రాజరాజేశ్వరి, పాలడుగు కృష్ణ ప్రసాద్, కర్నాటి అశ్విని కుమార్, మల్లెంపాటి లహరిన్, నాగాండ్ల లక్ష్మణ్, బోడేపూడి రవి, వెంకటేశ్వరరావు, నూకరపు కోటి, మద్దినేని శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు

# టిటిడి బోర్డు సభ్యులు నన్నూరి నర్సిరెడ్డిని కలిసిన పార్టీ నాయకులు



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్).

తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి, నన్నూరి నర్సిరెడ్డిని మహబూబాబాద్ పార్లమెంట్ నాయకులు అడహాక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ తోపాటు పార్టీ క్రియాశీలక ప్రతినిధులు మర్యాదపూ ర్వకంగా కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యుడుగా ఎన్నికైనందుకు శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం భద్రాచలం వెళు న్న నర్సిరెడ్డిని మార్గం మధ్య ఇల్లందులో మహబూబాబాద్ జిల్లా పార్లమెంటు నాయకులు అర్హత కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ పార్టీ నాయకులు స్వాగతం తెలుపుతూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహబూబాబాద్ పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రామచం ద్రరావు, ఆడహక్ కమిటీ సభ్యులు ముద్రగడ వంశీ మాట్లాడుతూ తెలు గుదేశం పార్టీలో కష్టపడి పని చేసేవారికి తెలుగుదేశం పార్టీ సమోచిత స్థానం ఇస్తుందని నర్సిరెడ్డి ని చూస్తే తెలుస్తుందని వారు అన్నారు. టీటీడీ బోర్డు సభ్యులుగా ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉంది అని వారు తెలిపారు. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో తెలుగుదేశం పార్టీ బలంగా ఉందని ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తెలుగుదేశం పార్టీ ఎంతో ముందంజలో ఉందని సభ్యత్వంలో కూడా ఇల్లందు నియోజకవర్గ టిడిపి పార్టీని రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపారని ఇక్కడ తెలుగు తమ్ముళ్లు రాష్ట్రానికే ఆదర్శమని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు చాందావత్ రమేష్ బాబు,సీనియర్ నాయకులు ప్రేయంచంద్ వ్యాస్, కొడాలి శ్రీనివాస్,నల్లమల వేణు,మంచినేని రత్నాకర్, బుల్లెటు శ్రీను, దొడ్డి కృష్ణ కలిశారు.

# సీపీఐ(ఎం) కార్యకర్త గంగాధరణి నాగేశ్వరరావు మృతి..

**-నాగేశ్వరరావు తమ కుటుంబం మొత్తం కూడా కమ్యూనిస్టుకే జీవితాన్ని దార పోసిన వ్యక్తులు..**

**-కేసులు నిర్భంధాలు లెక్కచేయాలి ధీశాలి**

**-నివాళ్లు అర్పించిన నాయకులు**

ఖమ్మం (సూర్య బ్యూరో):



సింగరేణి...కారేపల్లి ..మండలం విశ్వనాధపల్లికి చెందిన సీపీఐ(ఎం) సీనియర్ కార్యకర్త గంగాధరణి నాగేశ్వరావు(58) ఆదివారం మృతి చెందారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగేశ్వరరావు పరిస్థితి విషమించి మృతి చెందారు. మా కుటుంబం మొత్తం కూడా కమ్యూనిస్టు పార్టీకి పేద ప్రజల కోసం పోరాటం చేసిన వ్యక్తులం. నా మరణం భారతదేశ ప్రజలకు గుర్తింపు కావాలి. ఇదే ఆశయం. మృత దేహాన్ని మాజీ ఎంపీటీసీ వద్దే అజయ్‌బాబు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండెబోయిన నాగేశ్వరావు, మండలకార్యదర్శి కే.నరేంద్రలు సందర్శించి మృతదేహంపై పార్టీ పతాకాన్ని ఉంచి నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విశ్వనాధపల్లి ప్రాంతంలో పార్టీని రక్షించటంలో సమరశీల పోరాటాలలో వెనకాడుకు వేయని నికార్సైన కార్యకర్త అని అన్నారు. అనేక కేసులు, నిర్భంధాలు, శత్రువుల దాడులు ఎదుర్కొని తోటి కార్యకర్తల మానసిక స్థైర్యం కోల్పోకుండా అండగా ఉన్నారన్నారు. పార్టీకి వచ్చిన అనేక ఆటుపోట్లలో పార్టీరక్షించటంలో కృషి చేశారన్నారు. గంగాధరణి కుటుంబం సీపీఐ(ఎం)కు పెట్టని కోట అని వారి ఇల్లు పార్టీ కార్యాక్రమాలకు అడ్డగా ఉండన్నారు. చేతపట్టిన ఎర్రజెండాను కడవరకు ఎత్తిపట్టిన అమరజీవి గంగాధరణి నాగేశ్వరరావు ధన్యజీవి అని కొనియాడారు. ప్రజాపోరాటాలు నిర్వహించి పార్టీని బలోపేతం చేయటమే నాగేశ్వరరావు ఇచ్చే నివాళ్లు అని అన్నారు. నివాళ్లుఅర్పించిన వారిలో నాయకులు వజ్జా రామారావు, రేగళ్ల మంగ య్య, తుమ్మెజు రామ్మూర్తి, ఎస్‌కె.సైదులు, ఇమ్మడి నర్సయ్య, మేస్త్రీ సైదులు, సూరపురెడ్డి ఇంద్రారెడ్డి, దొంతు అనంతరాములు పాల్గొన్నారు.

# ప్రకృతిని కాపాడుకోవాలి

**- వనజీవి పద్మశ్రీ రామయ్య,- సేవా దృక్పథం కలిగి ఉండాలి, -అన్నం శ్రీనివాస్**

**- పులి గుండాలలో పిఎంశ్రీ గురుకుల పాఠశాల విద్యార్థులు**

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....



పిఎం శ్రీ కి ఎన్నికైన ఏన్కూరు గురుకుల పాఠశాల విద్యార్థులు పులిగుండాల ప్రాజెక్ట్ పర్యాటక అటవీ ప్రాంతాన్ని సందర్శిం చారు. వన విహార యాత్రలో 600 మంది విద్యార్థులు పులి గుండాల అటవీ ప్రాంతంలో సందడి చేశారు. వనజీవి పద్మశ్రీ రామయ్య, అన్నం శ్రీనివాస్ విద్యార్థులతో కలిసి వన విహారయాత్రలో పాల్గొన్నారు. అటవీ ప్రాంతంలో చెట్లు, గుట్టలు ఎక్కుతూ కష్టతరమైన పాదయాత్ర చేస్తూ ప్రకృతి అనుభవాన్ని ఆస్వాదిస్తూ విహార యాత్ర నిర్వహించారు. మానవ జీవితానికి ప్రకృతిలో చెట్లు, జంతువులు, జీవరాశుల అవసరాన్ని వనజీవి రామయ్య విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు. మానవులు ప్రకృతిలో మమేకమై ప్రకృతిని కాపాడుతూ జీవించాలని ప్రకృతిలో భాగమైన వనాలను, జంతు జీవరాసులను కాపాడుకోవాల్సిన అవసరం భావితరాలకు ఉందని తెలిపారు. విలువలు, సేవ, చదువులపై మక్కువ పెంచుకోవడంలో విద్యార్థులు సమాజ సేవలో భాగస్వాములు కావాలని సేవ గుణం కలిగి ఉండాలని అన్నం శ్రీనివాస్ విద్యార్థులకు ప్రోత్సాహాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ ఎఫ్ఆర్ఓ జి. ఉమా, వీఆర్వో సురేష్ కుమార్, రామ్ సింగ్, ఎఫ్ఎస్ఓ కాలు, ఎస్ పీ వో లావణ్య, నాగరాజు, సమత, ప్రసాద్ లింగం, డి శ్రీను, అజామలీ, మస్తాన్, బేస్ క్యాంప్ సుమన్, జానీ, అమ్ములు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు

సింగరేణి సూర్య మేజర్ న్యూస్

సింగరేణి..కారేపల్లి ఫిబ్రవరి 9.. దేవాదాయశాఖ ఉద్యోగుల విధులకు ఆటంక పరిచిన వాసిరెడ్డి సంపత్‌కుమార్ కారేపల్లి పోలీస్ స్టేషన్‌లో ఆదివారం కేసు నమోద్కెంది. పోలీసులు కథనం ప్రకారం.. కారేపల్లికి చెందిన వాసిరెడ్డి సంపత్‌కుమార్ దేవాదాయశాఖ ఆధ్వర్యంలో శ్రీవేంకటేశ్వరస్వామి(సంత) ఆలయం పక్కనే నివాసం ఉంటున్నాడు. ఆలయంలో పనిచేస్తున్న సిబ్బందిని వాసిరెడ్డి సంపత్‌కుమార్ మానసికంగా ఇబ్బందులు పెడుతూ విధులకు ఆటంకం కల్గిస్తున్నాడు. దీంతో ఆలయ జూనియర్ అసిస్టెంట్ మూడు మోహన్, సిబ్బంది రాందాస్ పోలీసులకు పిర్యాదు చేశారు. ఈ పిర్యాదుపై కారేపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాలను పరిశీలించిన ఎస్సి డి.డి. కస్తాల సత్యనారాయణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** జిల్లాలోని ఎస్సీ సంక్షేమ వసతి గృహాల్లో వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ తెలిపారు. ఆదివారం ఖమ్మం లోని ఎస్సీ కళాశాల బాలుర (ఏ)వసతి గృహంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్యూరిఫైయర్ యంత్రాన్ని డీడీ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సహకారంతో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పి శ్రీజ ప్రతిపాదనలతో జిల్లాలోని 52 ఎస్సీ వసతి గృహాల్లో ఈ యంత్రాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే



ఖమ్మం లోనీ రెండు వసతి గృహాల్లో వీటిని ఏర్పాటు చేయడం జరిగిందని, గంటకు 50 లీటర్ల మంచి నీరు యంత్రం ద్వారా ప్యూరిఫై అయి వస్తుందని తెలిపారు. ఈ వారం రోజుల్లో జిల్లాలోని అన్ని వసతి గృహాల్లో వీటిని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఒక్కో యంత్రం కోసం రూ.10 వేలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ అధికారి ఎస్ వెంకట్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

# స్థానిక ఎన్నికలకు దిశా నిర్దేశం చేసిన తుమ్మల

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

మంత్రి తుమ్మల క్యాంప్ ఆఫీస్ నందు కాంగ్రెస్ పార్టీ ఖమ్మం నియోజకవర్గ విస్తృత సాయి సమావేశం ఆదివారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రానున్న స్థానిక ఎన్నికలలో ఎలా ముందుకు పోవాలో దిశ నిర్దేశం చేయడం జరిగింది. ఇప్పటి దాకా చేసిన అభివృద్ధిని కుల కుషంగా వివరించడం జరిగింది . మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ ఖమ్మం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువాళ్ల దు ర్గాప్రసాద్,రాష్ట్ర గిడ్డంగుల చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మేయర్ పును కొల్లు నీరజ డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ డివిజన్ కార్పొరేటర్లు అధ్యక్షులు ముఖ్య నాయకులు కార్యకర్తలు ఈ యొక్క సమావేశం ఉద్దేశం రేపు జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని గ్రామాలో అన్ని మండలాల్లో మన కాంగ్రెస్ పార్టీ విజయం సాధిం చాడమే మన కర్తవ్యం నాయకులు కార్యకర్తలు అందరూ కలిసికట్టుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ యర్రగర్ల హనుమంతరావు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, రైతు సంఘం నాయకులు నలమల వెంకటేశ్వరావు, ఏన్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుత్తా వెంకటేశ్వరావు వివిధ డివిజన్ల కార్పొరేటర్స్ కమర్తపు మురళి, దుద్దుకూరు వెంకటే శ్వర్లు, మిక్కిలినేని మంజుల, షేక్ రఫీదా బేగం, మలిదు వెంకటేశ్వర్లు, లకావతు సైదులు, పాకల పాటి విజయనిర్మల, ముస్తఫా మిక్కిలినేని నరేంద్ర ఖమ్మం నగరం, రఘునాధపాలెం మండల కాంగ్రెస్ నాయకులు, నాగండ్ల దీపక చౌదరి పాలకుర్తి నాగేశ్వరరావు, చేతుల నాగేశ్వరావు, కాంపాటి వెంకన్న, ఆవాజ్ గౌస్, విశ్రాంత ఎంఈఓ వీరభద్రం గుడిపూడి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.





# సిపిఎం నేత భద్రయ్య దంపతులకు బిఆర్ఎస్ నాయకుల ఘన నివాళి

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఫిబ్రవరి 9 :** మండల పరిధి పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన సీనియర్ సీపీయం నేత మట్టూరు భద్రయ్య దంపతులు ఇటీవల మృతి చెందిన విషయం విధితమే. ఆదివారం మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు భద్రయ్య దంపతుల చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భద్రయ్య దంపతులు లేని లోటు ఆ పార్టీకీ, అన్ని వర్గాల ప్రజలకు తీరని లోటు అని పేర్కొన్నారు. సిపిఎం పార్టీకీ సీనియర్ కార్యకర్తగా, నాయకుడిగా ప్రజలకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సాను భూతిని వ్యక్తంచేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు పాలెపు రామారావు, కల్లూరు సొసైటీ అధ్యక్షులు బోబోలు లక్ష్మణరావు, దేవరపల్లి భాస్కరరావు, పోట్రు కిరణ్ సొసైటీ డైరెక్టర్ సొసైటీ మహిళ ఉపాధ్యక్షురాలు కొంగల నాగేంద్రమ్మ, బండి శ్రీనివాసరావు కోలా వెంకటేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, వల్లభనేని రవి చింతలపాటి చెన్నారావు, వల్లభనేని శ్రీనివాసరావు సేలం రామిరెడ్డి చెన్నూరు సొసైటీ సీఈవో దేవరపల్లి మురళీకృష్ణ సొసైటీ సిబ్బంది తదితరులు వున్నారు.



# జర్నలిస్టుకు ఇళ్ల స్థలాల కోసం వినతి



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇప్పించాలని రాష్ట్ర రెవిన్యూ, గృహా నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి కి వినతి పత్రం అందించారు. ఆదివారం క్యాంపు కార్యాలయంలో నేలకొండపల్లి,కూసుమంచి జర్నలిస్టు దయాకర్ రెడ్డి ని కలిసి సమస్యను వివరించారు. ఇళ్ల స్థలాలు జర్నలిస్టుల కోరిక మేరకు స్థానికంగా స్థలాలు అందించేలా కార్యచరణ ను రూపొందిస్తామని పేర్కొన్నారు. ఈ విషయం ను మంత్రి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు పోలంపల్లి నాగేశ్వరరావు,డేగల వెంకటేశ్వర్లు, ఎస్.నరసింహారావు, మందుల నాగరాజు,వనం అచ్యుత్రావు,గంజికుంట్ల వెంకన్న.గొలుసు ఆంజనేయులు,మాతంగి భార్గవ్,కొలికపొంగు సతీష్, లక్ష్మణ్,తిప్పర్తి సెదులు, రామచంద్రావు,కోటయ్య పాల్గొన్నారు.




# తలసేమియా చిన్నారులకు విద్యార్థుల రక్తదానం

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):** రక్తం హీనతతో తలసేమియా చిన్నారులు ఇబ్బందులు పడుతుండడంతో ఎస్సీ వసతిగృహ విద్యార్థులు రక్తదానం చేశారు. ఖమ్మంలోని ఎస్సీ సంక్షేమశాఖ కళాశాల బాలుర (బీ) వసతిగృహ విద్యార్థులు ఆదివారం రితన్య ఆసుపత్రిలో గల తలసేమియా డేకేర్ సెంటర్‌లో రక్తదానం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఎస్సీడీడీ కస్తాల సత్యనారాయణ అభినందించి, సర్టిఫికెట్లు అందజేశారు. చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లో విద్యార్థులు ముందుంటున్నారని అన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత ఉందన్న విషయం తెలిసి విద్యార్థులను ప్రొత్సహించి రక్తదానం చేయించామని తెలిపారు. ఆరోగ్యవంతులు రక్తదానం చేయడం ద్వారా తలసేమియా చిన్నారుల జీవితాలను కాపాడడంతో పాటు ప్రమాదాల్లో గాయపడిన వారికి, అత్యవస చికిత్సల్లో రక్తం అవసరమైన వారి ప్రాణాలను కాపాడవచ్చన్నారు. తలసేమియా చిన్నారులకు రక్తం కొరత రాకుండా సమాజం వారికి అండగా నిలబడాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ బాధ్యులు ప్రొద్దుటూరి రవిచందర్, వసతిగృహ సంక్షేమాధికారి సత్తార్, సంస్థ సభ్యులు ఎన్.ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు



# ఖమ్మం నగరంలో ఆకట్టుకుంటున్న వాల్ పెయింటింగ్స్






**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**

ఫిబ్రవరి 9 ఖమ్మం నగరం ఖమ్మం నగర పాలక సంస్థ ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఖమ్మం నగ రాన్ని సుందరీ కరణ చేయాలని నేపథ్యంలో క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఖమ్మం పట్టణంలో ఆర్టిస్టు చిత్రకారులచే వాల్ ప్రాజెక్టు నగర పాలక సంస్థ ఖమ్మం వారు ఏర్పాటు చేయడం జరిగింది.గతంలో తెలంగాణ రాష్ట్రం లోనే ఖమ్మం పట్టణ ఆర్టిస్టుల చిత్రకారులను బెస్ట్ అవార్డు పొందిన దృష్ట్యా, మళ్లీ ఖమ్మం పట్టణ ఆర్టిస్టుల చిత్రకా రులకు పని కల్పించడం అభినందనీయమని ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్టు ల యూనియన్ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఖమ్మం కమర్షియల్ ఆర్టిస్టుల యూనియన్ టీం సభ్యులు భరత్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో వచ్చిన వర్కును కంప్లీట్ చేయడం జరిగింది





# ప్రమాదాలకు నిలయంగా ధంసలాపురం బ్రిడ్జి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం శివారులోని దంసలాపురం బ్రిడ్జి ప్రమాదాలకు నిలయంగా మారింది. ఇటీవల కాలంలో తరచు ఈ రోడ్డులో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. బ్రిడ్జి వెడల్పు చిన్నగా ఉండటం వల్ల ఎదురుగా వస్తున్న వ్యక్తులు మార్జిన్ క్రాస్ చేసి రావడంతో తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. ఈ వారంలోనే ఇక్కడ నాలుగు నుండి ఐదు వరకు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఈ విషయంపై ట్రాఫిక్ పోలీసులకు స్థానికులు స్పీడ్ బ్రేకర్స్ ఏర్పాటు చేయాలని ఎన్నిసార్లు విన్నవించుకున్నప్పటికీ ఫలితం లేకుండా పోయింది. ఈ బ్రిడ్జి పైన అయిదారు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేసినట్లయితే వాహనదారుల వేగాన్ని నిరోధించ వచ్చు.తద్వార ప్రమాదాలు నివారించే అవకాశం ఉంది. ఇప్పటికైనా పోలీసు ఉన్నత అధికారులు స్పందించి తగు రక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుకుంటున్నారు.

# చెల్లా శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఏం ఎల్ ఏ రాందాస్ నాయక్

## -జవాన్ త్యాగాలు మరువలేనివి..

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

దేశ రక్షణకోసం తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా చేత్రువు సైన్యంపై యుద్ధం చేసి ప్రాణాలు పోగొట్టుకుంటున్న ఆర్మీ జవాన్ ల త్యాగాలు మరువలేమని వైరా నియోజక వర్గ ఎమ్మెల్యే మాలోత్.రాందాస్ నాయక్ అన్నారు.మండల పరిధిలోని అన్నవరం గ్రామంలో ఆర్మీ జవాన్ చెల్లా.శ్రీనివాస్ గత ఏడాది రోడ్ ప్రమాదంలో మృతి చెందాడు.అన్నవరం గ్రామంలోనీ తన వ్యవసాయక్షేత్రంలో కుటుంబ సభ్యుల సహకారంతో ఆయన జ్ఞాపకార్థం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని ఆదివారం వైరా ఏంఎల్ఏ రాందాస్ నాయక్, స్టేట్ స్పోర్ట్స్ పర్సన్ సత్యమూర్తి అరుణ్,పెట్ల. కృష్ణమూర్తి చేతుల మీదగా విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మృతి చెందిన ఆర్మీ జవాన్ శ్రీనివాస్ కుటుంబ వివరాలను తల్లి దండ్రులైన చెల్లా.సీతమ్మ,వెంకటేశ్వర్లును ఏం ఎల్ ఏ అడిగి తెలుసుకొన్నారు.పుట్టిన వాడు గిట్టక తప్పదని కుటుంబాన్ని ,భార్య పిల్లలను వదిలి దేశభక్తిపై ప్రేమతో ప్రజల రక్షణకై ఆర్మీ జవన్ గా ఉద్యోగంలోచేరుతారని వారు మరణం పొందిన ప్రజల గుండెల్లో ఎప్పుడు పదిలంగానే వుంటారని తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ



సభ్యులు చెల్లా.అంజయ్య,కృష్ణయ్య నీలమ్మ,దేవి,లోకేష్, హర్షిత,ప్రణవి, సంపూర్ణ,గాయిత్రి లను ఏం ఎల్ ఏ ఓదార్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బొర్రా.రాజశేఖర్,సూరంపల్లి. రామారావు ,ప్రధానోపాధ్యాయులు అచ్యుత్ రమణారావు, కోసూరి.శ్రీనివాసరావు ,చేరుకుమల్ల. రవి,గుండ్ల.కోటేశ్వరరావు, చింతనిప్పు.నరసింహారావు, కమటల.రేణుక, రాయల.పుల్లయ్య,ఐవిఒ జిల్లా అధ్యక్షులు జిడుగు. హనుమంతు రావు, గోపాల్ రావు,సత్యసాయి సేవా సంస్థ జిల్లా అధ్యక్షులు ధమ్మలపాటి. సుధాకర్,బార్ అసోసియేషన్ అధ్యక్షులు నేరెళ్ళ.శ్రీనివాస్,వెంకన్న, పి.వెంకటరాజు,చల్లా.నరసింహారావు, భద్రాజి,సత్యనారాయణ, ఎల్లయ్య, గోగుల.ఉపేందర్ పాల్గొని నివాళులు అర్పించారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేత్రదానం

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 12వ వార్డు లో నివాసం ఉంటున్న సుగ్గల నాగేశ్వరరావు అనారోగ్యంతో ఆదివారం తెల్లవారుజామున ఆకస్మికంగా మృతి చెందారు ఆయన నేత్రాలను ఖమ్మం నేత్రనిధికి దానం చేసేందుకు కుటుంబ సభ్యులు ముందుకు వచ్చారు వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు ప్రోత్సాహంతో వారు అంగీకరించారు దీంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఖమ్మం నేత్ర నిధి వారు నేత్రాలను సేకరించారు నేత్రదానంకు అంగీకరించిన కుమారులు సుగ్గల నరేందర్ సుగ్గల సురేందర్ లను పలువురు అభినందించారు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు నేత్రదానం చేయాలని ఒక నేత్రదానం ఇద్దరి నుండి నలుగురు అందులకు కంటి చూపు ప్రసాదిస్తుందని మరణానంతరం 6 నుండి 8 గంటల్లోగా నేత్రదానం చెయ్యాలని నేత్రదానం అనగా నల్లటి కను గుడ్డుపై ఉండే పల్చటి పొరను దానం చేయటం మాత్రమే అన్నారు కనుగుడ్డును పూర్తిగా తీయరని



తెలిపారు నేత్ర నిధికి దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను ఆయన అభినందించారు కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్ సభ్యులు గజ్జల కృష్ణమూర్తి తాటికొండ రాము పోలా శ్రీనివాసరావు కట్టా కృష్ణార్జునరావ్ సందీప్ ఆప్తాలమిక్ అసిస్టెంట్ నాగేశ్వరరావు శీలం వెంకట నర్సిరెడ్డి గజ్జల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# నెల నెలా వైద్య శిబిరం విజయవంతం

## -168 మందికి వైద్య సేవలు... మందుల పంపిణీ

## -ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

సిపిఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి నూతక్కి గంగాధర్ రావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక సిపిఐ(ఎం) కార్యాలయంలో జరిగిన 26 వ నెల నెల వైద్య శిబిరం విజయవంతమైంది.ఈ వైద్య శిబిరంలో 168 మంది రోగులకు డాక్టర్లు వైద్య సేవలు అందించారు.వైద్య శిబిరంలో షుగర్,బీపీ,కంటి సమస్యలతో పాటు ఇతర సాధారణ జబ్బులకు డాక్టర్లు పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించారు. నెలకు సరిపడా మందులను కేవలం 100 రూపాయలకే అందించారు. ఈ వైద్య శిబిరం డాక్టర్ చీకటి భారవి (ఎండి, డిఎం)గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్,డాక్టర్ సుబ్బారావు (ప్రముఖ వైద్యులు),126 మంది బిపి,షుగర్ తో పాటు జీర్ణకోశ వ్యాదులకు, ఇతర సాధారణ జబ్బులకు వైద్య సేవలు అందించారు. మరో 42 మందికి ఖమ్మం శరత్ మాక్స్ విజన్ వారిచే కంటి వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ ఫౌండేషన్ చైర్మన్ ఏటుకూరి రామారావు మాట్లాడుతూ వైద్య శిబిరానికి ప్రతి నెల ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుందన్నారు. సిపిఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటాలకే పరిమితం కాకుండా సేవా కార్యక్రమాలను కూడా మరింత విస్తృతంగా చేపట్టాలనే లక్ష్యంతో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో వీటికి అనుబంధంగా మరిన్ని సేవా కార్యక్రమాలను చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు.వైద్య సేవలు అందించిన డాక్టర్లు సిబ్బంది, వాలంటీర్లకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రతి నెల రెండవ





ఆదివారం షుగర్ బిపి జనరల్ వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ప్రజలకు బీపీ చెకప్, మాత్రలు వేసుకునే విధానంలో సేవలందించిన గ్రామీణ వైద్యులు బండారుపల్లి నాగేశ్వరరావు,బండి పుష్పలత,ఎస్ కే తానీషా, ఎన్టీఆర్ ఫౌండేషన్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ ఫౌండేషన్ కార్యదర్శి కే వి రెడ్డి, కోశాధికారి గుడవర్తి నాగేశ్వరరావు సభ్యులు, దుగ్గి వెంకటేశ్వర్లు,దండా సూర్యనారాయణ, విశ్రాంత ఉపాధ్యాయుడు వల్లంచెట్ల భాస్కరరావు,దండా సైదారావు,ఎస్.కె జమాల్ పాషా,షేక్ అబ్దుల్ రహీం, మంకెనపల్లి నరసింహారావు,ఏలూరి కోదండ రామారావు,ఎస్ మల్లికార్జున రావు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలు

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



పెనుబల్లి మండలంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాలయ్యాయి. పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామం వద్ద జాతీయ రహదారిపై వియ్యం బంజర వైపు వస్తున్న కారుని ఓవర్ టెక్ చేస్తున్న సమయంలో వెనక నుండి ఆటో ఢీకొట్టింది. ఆటో అదుపుతప్పి రోడ్డుపై పల్టీలు కొట్టడంతో ఆటో డ్రైవర్ రోడ్డుపై పడిపోయాడు. అదే సమయంలో సత్తుపల్లి వైపు నుండి ఖమ్మం వైపు వెళుతున్న లారీ రోడ్డుపై పడి ఉన్న ఆటో డ్రైవర్ మోచేతి పై టైరువెక్కడంతో ఆటో డ్రైవర్ కి తీవ్ర గాయాలు అయ్యాయి. ఆటోలో ప్రయాణికులు ఎవరు లేకపోవడంతో పెనుప్రమాదం తప్పింది. తీవ్రంగా గాయపడిన ఆటో డ్రైవర్ పెనుబల్లి మండలం లింగగూడెం గ్రామానికి చెందిన ఇడుపులపాటి శివశంకర్ గా గుర్తించారు. లారీ డ్రైవర్ అప్రమత్తంగా వ్యవహరించడంతో ప్రాణాపాయం తప్పినట్లు అయింది. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు 108కి ఫోన్ చేయడంతో సకాలంలో వచ్చిన 108 వాహనంలో పెనుబల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.

# ఉచిత కంటి వైద్య శిబిరం

**వైరాసూర్యమేజర్ న్యూస్:ు-**





లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా గ్రేట్ విజన్ క్లబ్ లయన్స్ కంటి ఆసుపత్రి సంయుక్త ఆధ్వర్యంలో రాయ గూడెం గ్రామంలో క్యాంప్ చైర్మన్ లయన్ కొర్ల కంటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం ప్రారంభించి నిర్వహించారు ఈ వైద్య శిబిరంలో 200 మంది పేషెంట్స్ స్క్రీనింగ్ నిర్వహించారు డాక్టర్ జి రవిచంద్ర ఆధ్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించారు అందులో సుమారు 50 మందికి కంటి ఆపరేషన్లు చేయాలని నిర్ధారించారు ఉచిత కంటి వైద్య శిబిరం కు ఉచితంగా మందులను ఓరుగంటి నారాయణరావు మల్లికార్జున మెడికల్స్ గొల్ల నాగేశ్వరరావు సాయి మెడికల్స్ వారు అందించారు ఈ కార్యక్రమంలో లయన్స్ కంటి ఆసుపత్రి నిర్వాహకులు ఆప్తమాలజీ ఉండ్రు శ్యాం బాబు వై బుచ్చి రామారావు కే గోపి నాగేశ్వరరావు చిన్న మధు మరియు హాస్పటల్ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తదాతలకు పద్మవిభూషన్,మెగాస్టార్ చిరు సత్కారం

## -అభిమానుల సంకల్పం వల్లే ఈ కార్యక్రమం నిరంతరంగా సాగుతూ ఉంది.. రక్తదాతల సమావేశంలో మెగాస్టార్ చిరంజీవి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**




పద్మవిభూషణ్ మెగాస్టార్ చిరంజీవి తాజాగా చిరంజీవి టారిటబుల్ ట్రస్ట్కు విచ్చేశారు. నిన్న హైదరాబాద్ లోని చిరంజీవి బ్లడ్ బ్యాంక్ లో మెగా రక్త దాతలను సత్కరించారు. ఖమ్మం నుండి Md.సాదిక్ అలీ తో పాటు రెండు తెలుగు రాష్ట్రల్లో అత్యధిక సార్లు రక్తదానం చేసిన మెగా రక్తదాతలను ఈ సందర్భంగా మెగాస్టార్ చిరంజీవి గారు మెమెంటోతో సత్కరించారు.ప్రతిఫలాన్ని ఆశించి ఏ పనిని కూడా మనం ప్రారంభించకూడదు. దీని పర్యవసానాలు ఏంటి? ఇలా చేస్తే ఏం వస్తుంది? అని ఆలోచించకుండా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించాను అని పేర్కొన్నారు.

# గ్రామీణ వైద్యుల సమస్యలపై శాసనమండలి చర్చిస్తా

-గ్రామీణ వైద్యుల సమస్యలను చిత్త శుద్ధితో పరిష్కరించాలి...

-ఎంఎల్సీ తాతా మధుసూదన్...

-గ్రామీణ వైద్యులు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి...

-జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కళావతిబాయి...

-ప్రభుత్వ వైద్య పథకాలలో గ్రామీణ వైద్యులను భాగస్వాములు చేయాలి..

-జిల్లా అధ్యక్షుడు పిట్టల నాగేశ్వరరావు...

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

రాత్రనక పగలనక మారుమూల ప్రాంతాల ప్రజలకు గ్రామీణ వైద్యుల గుర్తింపు విషయంపై శాసనమండలి సమావేశంలో చర్చిస్తానని ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధుసూదన్ అన్నారు. సేవా భావంతో వైద్యం చేసే గ్రామీణవైద్యుల సమస్యలను పాలకులు చిత్తశుద్ధితో పరిష్కరించాలని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్సీ తాతా మధు డిమాండ్ చేశారు. ఆదివారం ఖమ్మం బైపాస్ రోడ్డులోని క్రిష్ణ ఫంక్షన్ హాల్లో జరిగిన జిల్లా గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా మహా సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రస్తుతం మంత్రులుగా, ముఖ్యమంత్రులుగా వ్యవహరించినవారు.., వ్యవహరిస్తున్నవారు సైతం గ్రామీణ వైద్యుల దగ్గరే వైద్యం చేయించుకున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రజలతో మమేకమై ఇంటికే వచ్చి వైద్య చేసే గ్రామీణ వైద్యులసమస్యలను చిత్తశుద్ధితో పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందని అన్నారు. తమ సమస్యల సాధనకోసం కషిచేస్తున్న గ్రామీణ వైద్యులకు తమ అండదండలు నిరంతరం ఉంటాయని హామీ ఇచ్చారు. జ్యోతి ప్రజ్వలన అనంతరం జిలా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కళావతి బాయి మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులు పరిమితి దాటకుండా తమ పరిమితిని గుర్తెరిగి వైద్యం చేయాలని సూచించారు. కరోనా వంటి విషమ పరిస్థితుల సమయంలో గ్రామీణ వైద్యుల పాత్ర అమోఘమని, ఆ నాడు గ్రామీణ వైద్యులు సేవా భావంతో వ్యవహరించిన తీరు అభినందనీయమని అన్నారు. ఇదే స్ఫూర్తితో గ్రామీణ ప్రజలకు సేవలందించాలని కోరారు. గ్రామీణ వైద్యుల సంక్షేమసంఘం జిల్లా





అధ్యక్షులు, అనుభవవైద్యుల సంఘాల సమాఖ్య (తెలంగాణ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పిట్టల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. నేడు జరిగిన జిల్లా మహాసభలో తొమ్మిది తీర్మానాలను ఆమోదించామని తెలిపారు. గ్రామీణ వైద్యులకు పారామెడికల్ బోర్డు ద్వారా గతంలో మధ్యలోనే ఆగిపోయిన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమాన్ని పున:ప్రారంభిస్తూ.. కొత్తవారికి కూడా అవకాశం కల్పించాలని పేర్కొన్నారు. అదే విధంగా శిక్షణ అనంతరం వెంటనే సర్టిఫికెట్లను జారీ చేయాలని కోరారు. ఇదివరికే రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ అంశంపై వినతి పత్రాన్ని సమర్పించామని గుర్తు చేస్తు శిక్షణ కోసం వెంటనే బడ్జేట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గ్రామీణ వైద్యులు కూడా ప్రథమ చికిత్సకు మాత్రమే పరిమితం కావాలని సూచించారు. గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం సభ్యత్వం కలిగి గుర్తింపు కార్డు ఉన్నవారి సమస్యలనే పరిష్కరిస్తామని అన్నారు. గ్రామీణ వైద్యులకు చట్టభద్రత కల్పిస్తూ ప్రభుత్వ వైద్య పథకాలలో భాగస్వామ్యం కల్పించాలని గ్రామీణ వైద్యులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ దాడులను నిలిపివేయాలని వారిపై పెట్టిన కేసులను ఉపసంహరించుకోవాలని గ్రామీణ వైద్యుల oదరికి ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఈ నెల 18న హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద నిర్వహించే మహా సభకు గ్రామీణ వైద్యులు సంఘాలకు అతీతంగా పెద్ద ఎత్తున తరలి వచ్చి సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సంఘం రాష్ట్ర అధ్యక్షులు శంకర్ ముదిరాజ్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యులపై ప్రభుత్వ దాడులను విరమించుకుని, వారి వైద్యానికి చట్టబద్ధత కల్పించే విధంగా గతంలో అమలుపరిచిన గ్రామీణ వైద్యుల శిక్షణ కార్యక్రమాన్ని తిరిగి ప్రారంభించాలని కోరారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్







రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రారంభించిన శిక్షణ కార్యక్రమంలో శిక్షణ పూర్తి చేసినవారికి ఇప్పటివరకు సర్టిఫికెట్లు జారీ చేయకపోవడం విచారకరమని అన్నారు. ఈ సారి ఎలాంటి తప్పులకు ఆస్కారం ఇవ్వకుండా శిక్షణకు బడ్జేట్ విడుదల చేస్తూ.., వెంటనే శిక్షణను ప్రారంభించి, ఆ వెంటనే సర్టిఫికెట్లను ప్రదానం చేయాలని సూచించారు. విజ్ఞాన దర్శిని చైర్మన్ రమేష్ మాట్లాడుతూ.. గ్రామీణ వైద్యుల సమస్యలు, బాధ్యతలు, హక్కుల విషయంలో ఎలాంటి హేతుబద్దతకు తావునివ్వకుండా పాలకుల వైఖరి వల్ల గ్రామీణ వైద్యులు దాడుతలను ఎదుర్కొవాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పిదాలవల్ల గ్రామీణ వైద్యులు శిక్ష అనుభవించాల్సిన దుస్థితి ఏర్పడిందని, దీన్ని తిప్పి కొట్టడానికి గ్రామీణ వైద్యులందరూ సంఘటితంగా తమ హక్కుల సాధనకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా గ్రామీణ వైద్యులపై గాయకుడు అజయ్ పాడిన పాటల సీడీని, గ్రామీణ వైద్యుల క్యాలెండర్ ను ఎమ్మెల్సీ తాతా మధు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, బెల్లంకొండ మోహన్, వెంకటనారాయణ, శంకర్, లెక్కల నగేష్, రవిందర్, న్యాయవాది మేకల సుగుణారావు, టీఆర్ ఎస్ నాయకులు బెల్లం వేణు, Dr. పరుచూరి వెంకటేశ్వర్లు, dr. హర్షి త, గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎ.వెంకటచారీ, ఎన్ మణికుమార్, జి. వెంకటరామయ్య, ఎన్. సుదర్శన్, ఐ.నాగరారు, బి.వెంకటేశ్వర్లు, టి.రాము, కె.రాములు, బి.క్రిష్ణముర్తి, ఎల్.శ్రీనివాస రావు, దొడ్డ పాల్ రాజు, టి.జోషఫ్, ఎస్కే.వలి, బి.బాష్కర్, వెంకట రమణ, ప్రైవేటు ఆస్పత్రుల యాజమాన్యాలు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా అక్షరాలతోవ వార్షికోత్సవం

**-కథల, కవితల విజేతలకు పురస్కారాల ప్రదానం, -విజేతల రచనల సంపుటి ఆవిష్కరణ**



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

ప్రముఖ సాహితీ సంస్థ అక్షరాలతోవ సాహితీ సంస్థ ఏడవ వార్షికోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఖమ్మంలోని జెడ్పీ మీటింగ్హాల్లో అక్షరాలతోవ నిర్వాహకులు నామా పురుషోత్తం అధ్యక్షతన జరిగిన సభలో అంతర్జాతీయ స్థాయిలో విజేతలుగా నిలిచిన కథల, కవితలతో ప్రచురించిన పుస్తకాన్ని రిటైర్డ్ హెచ్ఎం, పరిశ సీతారత్నం ట్రస్ట్ వ్యవస్థాపకులు పరిశ పుల్లయ్య, స్పర్శ సామాజిక అధ్యయన కేంద్రం చైర్మన్ స్పర్శ భాస్కర్ ఆవిష్కరించారు. అనంతరం సభలో పరిశ పుల్లయ్య, భాస్కర్ మాట్లాడుతూ సమాజంలో మార్పులను గమనిస్తూ పీడితుల పక్షాన నిలిచే కవిత్వాన్ని ప్రోత్సహించడం అభినందనీయమన్నారు. ప్రశ్నించే తత్వాన్ని, శాస్త్రీయ పరిశీలనను పెంపొందించే రచనలు రావాలన్నారు. సామాన్యుల పక్షాన కవిత్వ నిలవాలన్నారు. సమాజహితాన్ని కోరుతూ సాహిత్య సేవ చేస్తున్న అక్షరాల తోవ సాహిత్య సంస్థను అభినందించారు. జెవివి రాష్ట్ర నాయకులు అలవాల నాగేశ్వర రావు మాట్లాడుతూ సైన్స్ను బలపరుస్తూ కవిత్వం రావాలన్నారు. ప్రశ్నించే తత్వాన్ని బలపరచాలన్నారు. ప్రముఖ కవి, విమర్శకులు సైదులు ఐనాల మాట్లాడుతూ నేర్చుకోవడం, నేర్పడం కవులు చేయాలన్నారు. కవులను ప్రోత్సహిస్తూ ఏడేళ్లుగా అక్షరాల తోవ చేస్తున్న కృషిని కొనియాడారు. ప్రముఖ రచయిత్రి వురిమళ్ల సునంద, ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు తాళ్లూరి లక్ష్మీ, ప్రముఖ రచయిత, గాయకుడు యోచన మాట్లాడుతూ




అక్షరాలతోవ సాహిత్య సేవను విశ్లేషిస్తూ అభినందించారు. ప్రముఖ సినీ దర్శకులు కొత్తపల్లి శేషు తన ప్రసంగంతో సభను అలరించారు. తెలుగు భాషా గొప్పతనం, అక్షరాల తోవ సాహిత్య సేవను కొనియాడుతూ వినిపించిన కవిత అందరినీ ఆకట్టుకుంది. విజేతల కథల, కవితలతో రూపొందిన పుస్తకాన్ని రాచమళ్ల ఉపేందర్ పరిచయం చేశారు. ఈ సందర్భంగా అక్షరాల తోవ వార్షికోత్సవం సందర్భంగా ప్రముఖ సామాజికవేత్త అన్నం శ్రీనివాసరావును సన్మానించారు.రెండు తెలుగు రాష్ట్రాల లోనుండి వచ్చిన కథ కవిత విజేతలు స్పందన సభికులను ఆకట్టుకుంది.. అనంతరం కథల, కవితల విజేతలకు పురస్కారం అందచేశారు. ప్రముఖ గాయకులు పాగి వెంకన్న, సత్యానందం, రేళ్ల శ్రీనివాస్, పొట్టేటి వెంకట్రామయ్య, సీత్లానాయక్ గీతాలు అందిరనీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అక్షరాలతోవ నిర్వాహకులు దాసరోజు శ్రీనివాస్, ప్రముఖ కవులు సయ్యద్ షఫీ, కన్నెగంటి వెంకటయ్య, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, కంచర్ల శ్రీనివాస్, ఇబ్రహీం నిర్గుణ్, పెద్దోజు నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షలు అంటే ఆందోళన వద్దు

**-జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-**

విద్యార్థులు పరీక్షలు అంటే ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ తెలిపారు.ఆదివారం కొత్తగూడెంలోని అంబేద్కర్ భవన్ లో బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ వసతి గృ హాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థు లకు పరీక్ష ప్రేరణ, శిక్షణ తరగతులు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొ న్నారు.ముందుగా కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభి ంచారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు పదవ తరగతి వార్షిక పరీక్షలకు సమయం దగ్గర పడుతున్నందున కస్టపడి చదవాలని మంచి మార్కులు తెచ్చుకోవాలని సూచించారు. పరీక్ష వ్రాసే విధానాన్ని విద్యార్థిని విద్యార్థులకు తెలపాలని ఉపాధ్యాయులకు సూచించారు. పరీక్షల కు ప్రశాంతంగా చదువుకోవాలని, మానసికంగా ఆందోళన చెందకుండా సిద్ధపడాలని కోరారు. ఇప్పుడు ఉన్న 40 రోజుల సమయం మంచి సమయమని సబ్జెక్టు వారీగా ప్రతిరోజు రివిజన్ చేసుకోవాలని, గత సంవత్సర ప్రశ్నపత్రాలు విశ్లేషించుకో వాలని, పాఠ్యాంశాలు మరొకసారి పునఃశ్చరణ చేసుకోవాలని, అయన తెలియజేశారు. విద్యార్థినీ విద్యార్థులకు వార్షిక పరీక్షల సామాగ్రిని అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా బిసి సంక్షేమ అధికారిని ఇ.ఇందిర, విషయ నిపుణులు మీరా హుస్సేన్, బిఎస్ఎన్ రెడ్డి, మోహన్ రావు, సైదులు, సైకాలజీ నిపుణులు వెంకటేశ్వర బాబు, వసతి గృహ సంక్షేమ అధికారులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** 1984-85 బ్యాచ్ టెన్త్ క్లాస్ జెడ్ పి హెచ్ ఎస్ పాల్వంచలో చదివిన పూర్వ విద్యార్థులు అపూర్వ సమ్మేళనం జరుపుకున్నారు. వీరు అపూర్వ సమ్మేళనం 40 సంవత్సరములు తర్వాత కలుసుకున్నారు. ఆదివారం బాపూజీ నగర్ లోని తమ స్నేహితుడు సుంకర రామ కోటేశ్వరరావు ఫామ్ హౌస్ లో కలుసుకున్నారు. వీరు లోని ప్రముఖులు కనగాల బాలకృష్ణ, సుంకర రామకోటేశ్వర రావు, కొమరవెల్లి రవీందర్, బూర్గుల దాసు, మంత్రి ఓం ప్రకాష్, సుధారాణి, కిలారు నిర్మల తదితరులు స్నేహితులు అందరూ కలుసుకొని ఉల్లాస బరితంగా తమ తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని వారందరూ సరదాగా కలుసుకున్నారు, వారి తమ తెలుగు గురువు అయినటువంటి బ్రహ్మాచారి ఇంటి దగ్గరికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు, వీరందరూ తమ పాత జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఉల్లాసభరితంగా కలుసుకున్నారు.

## ఎస్ఎఫ్ఎ జిల్లా సహాయ కార్యదర్శిగా బూదెబోయిన సాయి ఎన్నిక




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)-** ఈ నెల 5,6 తారీఖు లలో పాల్వంచ పట్టణంలో జరిగిన ఎస్ఎఫ్ఎ జిల్లా మహాసభల్లో జిల్లా సహాయ కార్యదర్శిగా ఎన్నుకున్నట్లు సాయి తెలియజేశారు. పాల్వంచ పట్టణ కేంద్రంగా డిగ్రీ చదువుతున్న సాయి విద్యారంగ సమస్యల పరిష్కారానికై అనేక పోరాటాలు చేస్తున్న క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ప్రాధాన్యత కల్పించిందని రానున్న రోజుల్లో విద్యారంగ సమస్యల కోసం మరింత కృషి చేసేందుకు ఒక బాధ్యతను తనపై ఉంచిందని వారు అన్నారు. జిల్లా మహాసభల్లో విద్యారంగ సమస్యల పరిష్కారం కొరకు పలు తీర్మానాలు ఏకగ్రీవంగా మహాసభ ఆమోదించినట్టు వారు తెలియజేశారు.

## టేకులపల్లి సబ్ పోస్ట్ ఆఫీస్‌లో చోరీకి యత్నం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) -** టేకులపల్లి ఉప తపాలా కార్యాలయం (సబ్ పోస్ట్ ఆఫీస్) లో శనివారం అర్ధరాత్రి చోరీయత్నం జరిగింది. దొంగలు కార్యాలయం తలుపు తాళం పగల కొట్టి లోపలికి ప్రవేశించి లోపల కలియ తిరిగారు. ఈ ఘటనపై టేకులపల్లి పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు టేకులపల్లి ఉపతపాల అధికారి నేలపట్ల ప్రసాద్ రెడ్డి తెలిపారు. లోపల ఎలాంటి వస్తువులు చోరీకి గురికాలేదని తెలిపారు. తలుపులు బద్దలుగా పగలగొట్టి చోరీకి ప్రయత్నించినా ఉపయోగం లేకుండా పోయింది. టేకులపల్లి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



## ఫిబ్రవరి 12,13 తేదీలలో నాగపూర్‌లో ఏ బి కె ఎం ఎస్ -బి ఎం ఎస్ మహాసభలు

### అధ్యక్షులు యాదగిరి సత్తయ్య



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ )-** అఖిల భారతీయ ఖదాన్ మజ్దూర్ సంఘ్ (బి ఎం ఎస్ ) 19వ త్రైవార్షిక మహాసభలు ఈ నెల 12,13 తేదీలలో నాగ్‌పూర్‌లోని రేషింబాగ్‌లో జరుగుతుందని తెలిపారు .భారత ప్రభుత్వంలోని గౌరవనీయులైన బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి మహా సభలను ప్రారంభిస్తారు,ముఖ్య అతిథిగా సురేంద్ర కుమార్ పాండే , ఆల్ ఇండియా ఉప ప్రధాన కార్యదర్శి హాజరవుతారని,బి ఎం ఎస్ ప్రధాన కార్యదర్శి బొగ్గు పరిశ్రమల బి ఎం ఎస్ ఇంచార్జి కె.లక్ష్మారెడ్డి గౌరవ అతిథిగా పాల్గొంటున్నారని అన్నారు .కోల్ ఇండియా, సింగరేణి కాలరీస్, నైవేలి లిగ్నైట్ కంపెనీలకు చెందిన 8 అనుబంధ సంస్థలు, సీఎంపీఎఫ్‌కు చెందిన 8అనుబంధ సంస్థల్లో పనిచేస్తున్న మహిళలు సహా 700 మంది ప్రతినిధులు మహాసభలకు హాజరు కాను న్నారు. భద్రత, వేగంగా క్షీణిస్తున్న శాశ్వత మానవశక్తి, కాంట్రాక్ట్/అవుట్‌సోర్సింగ్ లేబర్, కాలుష్యం , పర్యా వరణ పరిరక్షణ, మెడికేర్ సి ఎం పి ఎఫ్ /పెన్షన్ మొదలైన సమస్యలపై మహాసభలలో చర్చిస్తుంది. భవిష్యత్ ఆందోళన కార్యక్రమాలను చర్చిస్తుందని 12 వ తేదీన నాగపూర్‌లో భారీ ర్యాలీ చేపడతారని తెలిపారు . 13తేది న ఆఫీస్ బేరర్ల ఎన్నిక జరుగుతుందని యాదగిరి సత్తయ్య అధ్యక్షులు, యతిపతి సారంగపాణి ప్రధాన కార్యదర్శి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు.

## చారుగుండ్లను సన్మానించిన డాక్టర్ సావిత్రి



**కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్ ) -**భద్రాద్రి కొత్తగూడెం లో కీర్తి శేషులు గుజ్జుల సుధాకర్ రెడ్డి మెమోరియల్ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మాస్టర్ షటిల్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ను కొత్తగూడెం డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించు చున్నారు. ఈ క్రీడా పోటీలలో సుమారు 600 మంది క్రీడాకారు లు పాల్గొంటారని .ఇట్టి కార్యక్రమానికి ఈ రోజు ముఖ్య అతిథిగా టి ఆర్‌వికెఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చారుగుండ్ల రమేష్ హాజరై గుజ్జుల సుధాకర్ రెడ్డికి నివాళులు అర్పించారు . అంతర్జాతీయ స్థాయిలో షటిల్ టోర్నమెంట్ పోటీలలో పాల్గొనే క్రీడాకారులు ఈ టోర్నమెంట్ లో పోటీ పడుతున్న సందర్భంగా టాస్ వేసి పాల్గొనుచున్న క్రీడాకారులకు అభినందనలు తెలిపారు. అనంతరం జిల్లా బ్యాడ్మింటన్ కార్యదర్శి డాక్టర్ సావిత్రి చే రమేష్‌కి సన్మానం చేసి మెమొంటో అందజేయడం జరిగింది . ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సావిత్రి వారి భర్త యొక్క సంస్మరణార్థం నిర్వహిం చుచున్న ఈ క్రీడలు దిగ్విజయం కావాలని వారి ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో మహోన్నతమైన క్రీడాకారులు అభివృద్ధి చెందాలని అభిలాషించినారు. ఈ బాల్ బ్యాడ్మెంటేన్ టోర్నమెంట్ కార్యక్రమ ఆర్గనేజింగ్ కార్యదర్శి, 7వ దశ వర్కింగ్ ప్రెసిడెంట్ నారందాసు వెంకటేశ్వర్లు గారు ప్రముఖ పాత్ర నిర్వహించినారు. ఈ యొక్క కార్యక్రమంలో టిఆర్‌వికెఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాసూరి శ్రీనివాస్, రాష్ట్ర అసిస్టెంట్ సెక్రట రీ ముత్యాల రాంబాబు,జెన్కో ఉపాధ్యక్షులు ధర్మపురి నాగేశ్వరరావు,వై టి పి ఎస్ రీజినల్ కార్యదర్శి నాదేళ్ల రవి కుమార్ పాల్గొన్నారు.

## శ్రీ బాలాజీ వే బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలో ఎస్కే ఎస్బి అధినేత షేక్ బాజీ ఆధ్వర్యంలో శ్రీ బాలాజీ వే బ్రిడ్జిని ఏర్పాటు చేశారు. ఆదివారం వే బ్రిడ్జిని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తనయుడు రాష్ట్ర యువజన నాయకుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ తో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. తుమ్మల యుగంధర్ ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తూ వే బ్రిడ్జి పై కాటాను ప్రారంభించగా ఎమ్మెల్యే స్విచ్ ఆన్ చేశారు. మొదటగా వారు వే బ్రిడ్జి ప్రాంగణంలో మొక్కలు నాటారు. అనంతరం వారిని వే బ్రిడ్జి యజమాని శాలువాతో సత్కరించి జోడు ఎడ్ల బండిని బహుకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా, 24 గంటలు అందుబాటులో ఉంటూ వే బ్రిడ్జి వ్యాపారంలో అభివృద్ధి చెందాలని యజమానికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వనమా గాంధీ, నాయకులు నేరెళ్ల లాలయ్య, చింతం నరసింహ, రైతులు భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, వీరబోయిన వెంకటేశ్వర్లు, దారా ప్రదీప్, ఎస్కే ఎస్బి సిబ్బంది, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవనూరు-చంద్రాల గూడెంలో సిపిఐ గ్రామ శాఖ మహాసభలు విజయవంతం



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)** మండల పరిధిలోని ఉలవనూరు ఎస్సీ కాలనీలో, నిట్టా అమృత రావు అధ్యక్షతన చంద్రాలగూడెంలో వజ్జా ఆదినారాయణ అధ్యక్షతన గ్రామ శాఖ మహాసభలు జరిగినవి. ఈ సభలకు ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ముత్యాల విశ్వనాథం, పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్రావు, మండల నాయకులు నిమ్మల రాంబాబు,కొంగర అప్పారావు పాల్గొన్నారు. సభ అనంతరం గ్రామ శాఖ నూతన కమిటీని 15 మందితో ఎన్నుకోవడం జరిగింది. ఉలవనూరు ఎస్సీ కాలనీ గ్రామశాఖ కార్యదర్శిగా నిట్టా అమృత రావు సహాయ కార్యదర్శిగా బేతం మురళి చంద్రాల గూడెం గ్రామ శాఖ కార్యదర్శిగా కొర్సా పట్టాభి. సహాయ కార్యదర్శిగా. ఈసం చిన్న శేషయ్య లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.

## హెూలీవుడ్ ఆలోచన అభినందనీయం

### జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం పట్టణంలో మొట్టమొదటి సారి హెూలీవుడ్ కార్యక్రమ ఆలోచన చేయడం అభినందనీయమని జైభీమ్ రావు భారత్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు.ఆదివారం పార్టీ కార్యాలయంలో ఎం.కే.ఏ సోషల్ మీడియా ప్రమోటర్ గణేష్ ఆధ్వర్యంలో మార్చి 14వ తేదీన పట్టణంలోని ప్రగతి మైదానంలో జరగనున్న హెూలివుడ్ గోడ పత్రికలను ఆవిష్కరించారు.ఈ సంధర్భంగా కామేష్ మాట్లాడుతూ సంస్కృతి, సాంప్రదాయాలకు మేళవింపే హెూలీ పండుగ అని,దేశంలో విభిన్న మతాల,విభిన్న కులాల సాంస్కృతిక రంగాలకు నిలయంగా ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా మన దేశంలో ఉన్నాయని,మన పాత సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందన్నారు.నేటి సాంకేతిక యుగంలో మెట్రో నగరాల్లో మాత్రమే నిర్వహించే కార్యక్రమం మొట్టమొదటి సారి కొత్తగూడెం పట్టణంలో సాంప్రదాయ రంగులతో,డిజే సౌండ్ తో,రైన్ డ్యాన్స్ కార్యక్రమం నిర్వహించడం ద్వారా ప్రజలు ఆనందడోలికల్లో మునిగి తేలడం ఖాయమని ఆశాభావం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో గొగ్గిళ్ళ గణేష్, అభి, బన్ను, శ్యామ్, శివ తదితరులు పాల్గొన్నారు.